

సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 25 నవంబరు 2025 | పేజీలు 8


## పత్తి రైతుల ఇబ్బందులు..

# పట్టించుకోని అధికారులు

- ఇష్టానుసారంగా సిసిఐ అధికారుల తీరు
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతార్
- రైతులను కసురుకుంటున్న జిన్నింగ్ మిల్లుల నిర్వాహకులు
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు
- రైతులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలం



**కల్వకుర్తి సూర్య న్యూస్:** కల్వకుర్తి డివిజన్ పరిధిలోని 11జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. సోమవారం తిరుమల జిన్నింగ్‌మిల్ (మహాలక్ష్మి)లో రైతులు ఇబ్బందులకు గురవుతున్న అధికారులుపట్టించుకోవడంలేదని రైతులు వాపోయారు, సిసిఐ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ మ్యాచర్ లో 8 శాతం తేమశాతం ఉన్న 9, 10 వరకు తేమశాతం ఉన్నట్లు రసీదులో రాసిన ట్లు రైతులు తెలిపారు, ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న విషయం దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన ప్రతి గింజను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ సీసీఐ అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించడం శోచనీయం. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు రైతులు వాపోయారు, ఆరుగా లం పండించిన పంటకు సరిగ్గా మద్దతు ధర దొరకగా తీవ్రంగా నష్టపోతున్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు, జిన్నింగ్ మిల్ వద్ద రైతులను మా మిల్లు వద్దకు ఎందుకు వచ్చావు, ఎవరు రమ్మన్నారు, అంటూ మిల్లు నిర్వాహకులు కసురుకుంటున్నారని తమ గోడును విన్నవిం చారు, కొందరి రైతులకు మాత్రం సగంపత్తి లోడును కాలి చేస్తూ మరికొంత సగంపత్తి వాహ నాలలోనే ఉంచిపక్కకు పెడుతున్నారని రైతులుతెలిపారు, కాయలు గా ఉన్నాయని, నల్లగా ఉందని సిసిఐ అధికా రులు తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని ప్రభుత్వం పట్టించు కోవాలని వేడుకుంటున్నారు, కొన్ని మిల్లుల్లో కనీస అవసరాలు కూడా రైతులకు సమకూర్చడం లేదని పేర్కొన్నారు, ఈ తతంగం అంతా కల్వకుర్తి డివిజన్ పరిధిలోని కొన్ని జిన్నింగ్ మిల్లుల్లో జరుగుతున్నప్పటికీ మార్కెట్, వ్యవసాయ అధికారులు చుట్టపు చూపుల పర్యవేక్షణ చేస్తున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి, ఇప్పటికైనా ఉన్నతాధికారులు

మిగతా 2లో



## పంచాయితీ ఎన్నికల్లో లబ్దికోసమే ఇందిరమ్మ చీరలు

- రెండేళ్లకు ఇందిరమ్మ గుర్తుకు వచ్చిందా..?
- సమాన జనాభా ప్రకారం మండలాల విభజన చేయాలి
- జిల్లా కేంద్రంలో ఆస్పత్రి ఉండాల్సిందే
- అభివృద్ధి అంతా కేంద్రం నిధులతోనే..రాష్ట్రం దివాళా తీసింది
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఎంపీ డికె. అరుణ విమర్శ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** వచ్చే గ్రామ పంచాయితీ ఎన్నికల్లో లబ్ది పొందాలని ఇందిరమ్మ చీరలు ఇందిరమ్మ ఇళ్ల పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని పాలమూరు ఎంపి డికే అరుణ విమర్శిం చారు. అధికారం లోకి వచ్చి రెండేళ్లు గడిచాయి ఇన్నాళ్లు ఇందిరమ్మ గుర్తుకు రాలేదా ఎన్నికలు వస్తున్నాయని గుర్తుకు వచ్చిందా అని ఆమెప్రశ్నించారు. సోమవారం డికె. అరుణ నారాయణపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఉండివుంటే స్థానిక సంస్థల పదవి కాలం ముగిసిన వెంటనే నిర్వహిం చాల్సి ఉందన్నారు. కానీ రాష్ట్రం దివాళా తీయడంతో కేంద్రం నుంచి రావాల్సిన 3వేల కోట్ల నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందుకు వెళుతున్నారని అన్నారు. హామీలన్నీ తుంగలో తొక్కి ఎన్నికల్లో గెలువాలనే తపనతో ఇందిరమ్మ ఇళ్ల, ఇందిరమ్మ చీరల తాయిలాలు అందిస్తున్న దనీ విమర్శించారు. ప్రజలు వాస్తవాలు గుర్తించాలని కోరారు. విద్యార్థులు, మహిళలు, చేనేతకార్మికులు, రైతులు, వికలాంగులకు ఇచ్చిన హామీలను మరిచి పోయి ముతక 3 వందల రూపాయల చీరలు తీసుకుని కాంగ్రెస్ మద్దతు దార్లను గెలిపిస్తే ప్రజల తరపున ప్రభుత్వాన్ని నిలదీసే వారు ఉండని ప్రజలకు సూచించారు. దమ్ముంటే పాలమూరు జిల్లాలో రోడ్లు బాగు చేయాలని సవాల్ చేశారు.ఇచ్చిన హామీలకు దిక్కులేక కేంద్రం నిధుల కాంగ్రెస్

మిగతా 2లో

## విద్యారంగానికి అధిక ప్రాధాన్యత

- రూ.50 కోట్లతో రాష్ట్రానికే తలమానికంగా పాఠశాల, కళాశాల నిర్మాణం
- ఇంటిగ్రేటెడ్ స్కూల్, బాలుర పాఠశాల, జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ
- పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి, కలెక్టర్.ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తిప్రతినిధి:** సీఎంరేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజాప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యమిస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మరికుంట మెడికల్ కాలేజీ సమీపంలో 20 ఎకరాలలో

మిగతా 2లో

## మసిపూసి మారేడు కాయ చేయడంలో

# సీఎం సిద్ధహస్తుడు

- మీ గురువు గారి మాదిరిగా ప్రపంచ బ్యాంక్‌కు తెలంగాణ మహిళల శ్రమను కుదవ పెట్టవద్దు
- నిరంజన్ రెడ్డి ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడితే ఊరుకునేది లేదు
- హరీష్ రావు మనిషి కాబట్టి నిరంజన్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదా?
- సాంస్కృతిక వారసత్వం, సంపదకు వనపర్తి పెట్టింది పేరు
- చేనేత కార్మికుల సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం
- మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** కోటి మందిని కోటీశ్వరులు చేస్తామని సీఎం.రేవంత్ రెడ్డి చెప్పేదంతా ట్రాష్, మోసమని..ఇకనైనా మసిపూసి మారేడు కాయ చేయటాన్ని మానేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు.జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఇవాళ వనపర్తిలో మీడియాతో మాట్లాడిన కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన తండ్రి వయసు వారని, ఇన్నాళ్లు తాను ఏమి అనలేదని కానీ ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తనను ఉద్దేశించి పుచ్చువంకాయ, సచ్చు వంకాయ అని నిరంజన్ రెడ్డి మాట్లాడుతున్నారట..ఇన్నాళ్లు మీ వయసుకు గౌరవించాను. ఇంకో సారి నాపై పిచ్చి పిచ్చిగా మాట్లాడితే పుచ్చ

మిగతా 2లో

## విద్యారంగానికి అధిక ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనులకు కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో నూతన ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువుకున్న పాఠశాల, కళాశాలను రాష్ట్రానికే తలమానికంగా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం రూ. 50 కోట్లతో నూతన భవనాలను నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రస్తుతం నిర్మించబోయే కొత్త ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం వనపర్తిలో ఉన్న చారిత్రక రాజభవనం నిర్మాణ శైలిని పోలి ఉంటుందని అన్నారు.రాబోయే సంవత్సర కాలంలో ఈ పాఠశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చే విధంగా పనులు ముమ్మరం చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు సాయి చరణ్ రెడ్డి, కృష్ణ, చీర్ల చందర్, పాకనాటి కృష్ణ, సత్యం సాగర్, పరుశురాం, ఎస్ఎల్ఎన్.రమేష్, బ్రహ్మం, మధు సూదన్ రెడ్డి, ఎత్తం రవి ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికల్లో లబ్దికోసమే ఇందిరమ్మ చీరలు

(మొదటి పేజీ తరువాయి)

కోసం కక్కుర్తి పడుతున్నదని ఘాటు విమర్శలు చేశారు. రిజర్వేషన్లు గందరగోళంగా ఉన్నాయని అన్నారు. ఈ ఎన్నికల కోసం కాంగ్రెస్ తీరు చూస్తే నవ్వొ స్తుందన్నారు. 2011 జనాభా ప్రకారం ఎస్సీ,ఎస్టీ సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్ల, 2024 సర్వే ప్రకారం వార్డ్ మెంబెర్స్ రిజర్వేషన్ల,పార్టీ పరంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలా ఇస్తారనీ అన్నారు. పార్టీ గుర్తులపై సర్పంచులు గెలవరు, అలాంటప్పుడు పార్టీ పరంగా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి నాకు కొడంగల్ నారాయ ణపేట హైదరాబాద్ – సికింద్రా బాద్ ఎలానో అని ఇప్పుడు ఆ మాట ఏమైందనీ ప్రశ్నించా రు.ఒక్క మీకొ డంగల్కు రోడ్లు వేసుకుంటే హైదరాబాద్ – సికింద్రాబాద్లా మారిపో యినట్లేనా అని ప్రశ్నించారు. ఈ జిల్లా వాసికి ముఖ్య మంత్రి అవకాశం వచ్చినా ఇక్కడి ప్రజలకు ఒరిగింది ఏముందనీ అన్నారు. ఒక్క మీ కొడంగల్లో డబల్ లేన్, 4 లైన్ రోడ్లు వేసుకుంటే సరిపో తుందాఇలా అయితే గతంలో ఉన్న కెసిఆర్కి మీకుతేడా ఏముందని ప్రశ్నించారు. మహబూబ్నగర్, నారాయణపేట జిల్లాలు వెనుకబడిన ప్రాంతాలేనని అందరికీ తెలుసు. గతంలో ఇక్కడి నుంచే రేవంత్ ఎమ్మెల్యేగా పని చేశారు ఇప్పుడు ఏకంగా సిఎం అయ్యారు ఆహోదాలో ఇచ్చిన మాట పాటించి ఉమ్మడి జిల్లాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లాలో జిల్లా అస్పత్రి సమస్య పెద్దదనీ అన్నారు. పేరుకే పెద్ద అస్పత్రి అయినా ఇక్కడ సరిగా వైద్యం అందద నీ విమర్శించారు. వెంటనే జిల్లా కేంద్రంలో ఆస్పత్రి ఏర్పా టుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారికి సుచిస్తానని తెలిపారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు నాగురావు నామాజీ, కే. రతాంగ్ పాండురెడ్డి, బి.కొండ య్య, జిల్లా బిజెపి అద్యక్షు డు సత్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తిరుపతి రెడ్డి, లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్, బలరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి గ్రామంలో చీరల పంపిణీ



**వంగూరు సూర్యన్యూస్:** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో వివోఏల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు కడారి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా మారాయని పేర్కొన్నారు.ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందించడం తోపాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉచిత గ్యాస్ సిలిండర్ ఇందిరమ్మ ఇండ్లు సన్న బియ్యం కొత్త రేషన్ కార్డులన్నీ మహిళల పేరు పైనే అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు కడారి కవిత రాధా పద్మమ్మ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సిద్ధహస్తుడు

(మొదటి పేజీ తరువాయి)

లేచిపోతుందని ఘాటుగా హెచ్చరించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతి, అక్రమాల వల్ల వనపర్తి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని నిరంజన్ రెడ్డి అవినీతి గురించి కేసీఆర్కు తెలియదా? లేదా ఈ అవినీతి కేసీఆర్ వరకు వెళ్లకుండా హరీశ్ రావు కాపాడారా అని నిలదీశారు. నిరంజన్రెడ్డి అవినీతికేసీఆర్కు ఇప్పటివరకు తెలియదనే తాను అనుకుంటున్నానని ఇవాళ మీడియా ముఖంగా నిరంజన్ రెడ్డి అవినీతిని కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తున్నానని, ఇక్కడ ఏ చిన్న పిల్లాడిని కదిలించినా నిరంజన్ రెడ్డి అరాచకలు చెబుతున్నారని అన్నారు.నిరంజన్ రెడ్డి లాంటి నాయకులను ప్రజలమీద రుద్ది ఉద్యమకారులను ఇబ్బంది పెట్టడం ఎందుకని కవిత ప్రశ్నించారు. నిరంజన్ రెడ్డి లాంటి మనుషులు రాజకీయాల్లో ఉండకూడదన్నారు. నిరంజన్ రెడ్డి బీసీలు, ఉద్యమకారులపై పెట్టిన కేసుల గురించి బాధితులు చెప్పుకుంటూ బాధితులు ఏడుస్తున్నారన్నారు. ఒక్కసారి మంత్రి అయిన నిరంజన్ రెడ్డి మూడు ఫామ్హౌస్లు కట్టుకున్నారని ఇందులో అసైండ్ భూములు కూడా ఉన్నాయని, కృష్ణా నది కాలువ ఆయన ఫామ్హౌస్లో నుంచి వెళ్తోందని చెబుతున్నారన్నారు.ఈ బీఆర్ఎస్ తో తనకు సంబంధం లేదని అయినా ఉద్యమాకారులు ఆ పార్టీలో ఉండలేక మింగలేక చస్తున్నారని చెప్పారు.హరీశ్ రావు మనిషి కావడం వల్లే నిరంజన్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని తాను బలంగా నమ్ముతున్నానన్నారు. ప్రపంచ బ్యాంక్ కు తెలంగాణ మహిళల శ్రమను కుదవ పెట్టవద్దు పాలమూరు బిడ్డను అని చెప్పుకుంటున్న మన సీఎం. రేవంత్ రెడ్డి మహిళ పేరుతో లోన్లు తెచ్చి వారి శ్రమను వాడుకోవాలని చూస్తున్నారని..మీ గురువు గారి మాదిరిగా ప్రపంచ బ్యాంక్ కు తెలంగాణ మహిళల శ్రమను కుదవ పెట్టవద్దని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యనించారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలో 2017 నుంచి 2024వరకుచేనేత కార్మికుల రూ. 1లక్ష రుణమాఫి రూ.33కోట్లు బకాయిఉందని, 20నెలల్లో చేనేత కార్మికుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోలేదన్నారు. కానాయిపల్లి శంకర్ సముద్రం నిర్వాసితులకు తగు న్యాయం చేయాలని, అందుకు మాజి ఎమ్మెల్యే. రావుల తన వంతు పోరాటం చేయాలన్నారు. పెబ్బేరు రోడ్ల విస్తరణలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.వందల ఏళ్ల ఘన చరిత్ర ఈ జిల్లాకు ఉందని,సాహు మహారాజ్ స్ఫూర్తి తో విద్యాసంస్థల్లో అప్పట్లోనే రిజర్వేషన్లు ఇచ్చారన్నారు.తెలంగాణ తెచ్చుకున్నదే బీమా, నెట్టంపాడు,కల్వకుర్తి లాంటి ప్రాజెక్ట్ లు పూర్తి చేయటానికి కానీ ఇప్పుడు వరకు అది జరగలేదన్నారు. వనపర్తి డయాగ్నిస్టిక్ సెంటర్లో మెషీన్లను ఎలుకలు కోరికాయంటా?ఏ పొలిటికల్ ఎలుకలో తెలుపాలన్నారు. వనపర్తి జిల్లాలో నాలుగున్నర లక్షల టన్నుల ధాన్యం పండుతుందని అంచనా వేశారని,కానీ మూడన్నర లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నారని... అందుకోసం 1000 కి పైగా కొనుగోలు కేంద్రాలు కావాలి, కానీ 330 మాత్రమే పెట్టారని తెలిపారు.రైతులకు బోనస్ ఎగ్గొటేందుకే కొనుగోలు ఆలస్యం చేస్తున్నారని మండిపడ్డారు. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్ట్ను పూర్తిచేయాలని, సీఎం మాట్లాడితే పాలమూరు పులిబిడ్డను అని చెప్పుకుంటారని..మరో 10వేల కోట్లు ఖర్చు చేస్తే నాలుగున్నర లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయని అన్నారు.నిజంగా మహబూబ్నగర్ జిల్లాపై సీఎంకు ప్రేమ ఉంటే అచ్చంపేటలో తులం బంగారం, వనపర్తిలో స్కూటీలు, కొడంగల్ లో మహిళలకు రూ. 2500 ఇవ్వాలన్నారు. వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం గతేడాది రూ. 23 కోట్లు విడుదల చేస్తే ఇప్పటి సీఎం రద్దు చేశారన్నారు. అవసరమైతే వంద కోట్లు కేటాయించాలి కానీ,విడుదలైన నిధులను రద్దు చేయటం అన్యాయమని విమర్శించారు.కక్షపూరిత రాజకీయాల కారణంగా వనపర్తి పాలిటెక్నీక్ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని,ఫిబ్రవరి 13 వరకు కాలేజ్ ను బాగు చేయాలని...లేదంటే జాగృతి తరపున వచ్చి మేమే బాగుచేస్తామన్నారు.రూ.50 వేలు, లక్ష రూపాయల లోన్ తో మహిళలు కోటిశ్వరులు అవుతారా?ఇంకా మహిళలను మోసం చేసే మాటలను సీఎం మానుకోవాలన్నారు.ఈ సమావేశంలో కవిత వెంట పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## పట్టించుకోని అధికారులు

(మొదటి పేజీ తరువాయి)

కల్వకుర్తి డివిజన్ పరిధిలోని జిన్నింగ్ మిల్లులపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు.



**30 క్వింటాలకు 10 క్వింటాలు రిజెక్ట్ చేశారు :** కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామానికి చెందిన శేఖర్రెడ్డి 30 క్వింటాల పత్తిని సీసీఐకొనుగోలు కేంద్రానికి తీసుకురావడం జరిగింది. మ్యాచర్లో 9 శాతం తేమ ఉన్నప్పటికీ సీసీఐ అధికారులు పది శాతం తేమశాతం ఉన్నట్లు రసీదులో రాశారని, 20 క్వింటాల పత్తి లోడును ఖాళీ చేయడం జరిగిందన్నారు, అందులో 10 క్వింటాల పత్తిని రిజెక్ట్ చేసి వాహనాన్ని పక్కకు పెట్టారని తెలిపారు. ఎవరికి చెప్పాలో తెలియడం లేదని రైతు శేఖర్ రెడ్డి వాపోయారు.



**33 క్వింటాల పత్తిని రిజెక్ట్ చేశారు. :** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం తుమాస్పల్లి గ్రామానికి చెందిన రైతు జమ్ములమ్మ 33 క్వింటల పత్తిని తిరుమల జిన్నింగ్ మిల్ (మహాలక్ష్మి) సిసిఐ కొనుగోలు కేంద్రానికి తీసుకురావడం జరిగింది. మ్యాచర్ 10 శాతం వచ్చిందని, కాయలుగా ఉందని, నల్లగా ఉందని సీసీఐ అధికారులు రిజెక్ట్ చేశారని రైతు జమ్ములమ్మ తెలిపారు, తమ గోడును ప్రభుత్వం పట్టించుకోవాలని వేడుకున్నారు.

**అన్ని జిన్నింగ్ మిల్లులను పర్యవేక్షణ చేస్తున్నాం..**



కల్వకుర్తి డివిజన్ పరిధిలోని 11జిన్నింగ్ మిల్లులలో సీసీఐ కొనుగోలు చేస్తుందని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నా మని మార్కెట్ సెక్రటరీ శివరాజ్ తెలిపారు. జిన్నింగ్ బిల్లుల వద్ద రైతులకు మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు సెక్రటరీ శివరాజ్ తెలిపారు. తమ దృష్టికి వచ్చిన రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు సెక్రటరీ శివరాజ్ పేర్కొన్నారు. సీసీఐ అధికారులు నల్లగా ఉన్న పత్తికి, కాయలు కాయలుగా ఉన్న పత్తికి, మ్యాచర్ లో వచ్చిన దానికంటే ఎక్కువగా రాస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పరిష్కరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**– మార్కెట్ సెక్రటరీ శివరాజు**

# శ్రీ కురుమూర్తి స్వామి హుండీ ఆదాయం

## - రూ. 84 లక్షల 13 వేల 144



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** తెలంగాణ పల్లె ప్రజల ఆరాధ్య దైవం చిన్నచింతకుంట మండల పరిధిలో అమ్మపూర్ గ్రామసమీపంలో వెలసిన శ్రీకురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతు న్నాయి సోమవారం బ్రహ్మోత్సవాలకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలతో పాటు కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులతో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్న అనంతరం కానుకల రూపేనా స్వామివారి మూడు విడతలుగా ఏర్పాటు చేసిన హుండీలలో మొక్కుబడిగా సమర్పించిన కానుకలను అధికారులు పాలకమండలి సమక్షంలో హుండీలను లెక్కించారు. మొదటి సారి హుండీ రూ28,70,536 రెండవ హుండీ రూ24,83,628 ఆదాయం వచ్చింది. సోమవారం మూడవ సారీ స్వామివారి హుండీ నీ దేవస్థానం చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి దేవాదాయ శాఖ పర్యవేక్షకులు శ్రీనివాస్ సమక్షంలో హుండీని లెక్కించగా హుండి లెక్కించగా రూ30, 58, వేల 980 ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు ఈబ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మూడు హుండీల లెక్కింపుల ద్వారా మొత్తం ఆదాయం రూ 84 లక్షల 13 వేల 144 ఆదాయము వచ్చినట్లు వారు తెలిపారు గత సంవత్సరం 2024 హుండీల ఆదాయము రూ 79 లక్షల 68 వేల 810 రాగ ప్రస్తుతము ఈ సంవత్సరం 2025 రూ. 4 లక్షల 44వేల 334 అదనంగా వచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు భారతమ్మ రాములు, గోపాల్ ఉంద్యాల శేఖర్ నాగరాజు కమలాకర్ భాస్కరాచారి బాదం వెంకటేశ్వర్లు బాదం వెంకటేశ్వర్లు చక్రవర్ధన్ రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు వెంకటయ్య అర్చకులు సత్యనారాయణ లక్ష్మి నరసింహ చార్యులు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



## తర్నికల్‌కు ఏఈఓను నియమించాలి

### - ఏడిఏ కార్యాలయం ముందు రైతుల ధర్నా



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని తర్నికల్ గ్రామానికి ఏఈఓను నియమించాలని కోరుతూ బిఆర్ఎస్ మండల నాయకులు తాళ్ల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ రైతులు కల్వకుర్తి డివిజన్ వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పంటనష్టాన్ని ఆన్లైన్లో ఎక్కించుకోలేక పోతున్నామని, మొక్కజొన్న టోకెన్లు, వరి ధాన్యం టోకెన్లు, పత్తి ఆన్లైన్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏడిఏ కు వివరించారు, ఈ కార్యక్రమంలో రైతులు ఎండి జాంగిర్, పబ్బు పరశురాములు, కొమ్మగోని చంద్రమౌళి వస్పరి బాలకృష్ణ, గొడుగు బాలస్వామి, తొంట మల్లేష్, శ్రీశైలం, పాండు బేగిని శ్రీశైలం,గోపి,రవి మల్లయ్య,రాములు తదితరులు ఉన్నారు.

## పరుగు పందెంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అవుసలికుంట విద్యార్థి



**లింగాల, సూర్య న్యూస్:** విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఖేలో ఇండియా అస్మిత క్రీడల్లో భాగంగా జిల్లా స్థాయిఆరు కిలోమీటర్ల పరుగు పందెంలో మండల పరిధిలోని అవుసలికుంట గ్రామానికి చెందిన వంగూరు సాయికుమార్ ప్రావీణ్యం కనపరుచుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు తోపాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో జరిగిన అభినందన కార్యక్రమంలో జిల్లా స్థాయిలో విజేతగా నిలిచిన సాయికుమార్ ను ఘనంగా సన్మానించారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలో జరిగిన జిల్లాస్థాయి అస్మిత అథ్లెటిక్స్ పోటీల్లో ఆరు కిలోమీటర్ల పరుగు పందెంలో రాణిస్తూ జిల్లా స్థాయిలో మొదటి బహుమతి కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అవుసలికుంట గ్రామానికి చెందిన వంగూరు లక్ష్మీదేవమ్మ బాలస్వామి దంపతుల కుమారుడైన సాయికుమార్ సికింద్రాబాద్ అల్వాల్ లోని ప్రభుత్వ ఐటిఐ డిగ్రీ కళాశాలలో ఎలక్ట్రికల్ వెహికల్ కోర్స్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనుండడం నల్లమల ప్రాంతానికే గర్వకారణమని రంగినేని శ్రీనివాసరావు అన్నారు. సాయి కుమార్ భవిష్యత్తులో కూడా మెరుగైన రీతిలో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చంద్రయ్య, హెచ్ఎం పాండు, మహిళా సంఘం అధ్యక్షురాలు అబేదాబేగం తదితరులు పాల్గొన్నారు.

## మైనార్లు వాహనాలు నడిపితే చట్టారీత్యా నేరం

### - సీనియర్ సివిల్ జడ్జి వి రజిని



**గోపాలపేట సూర్య :** చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వాహనాలు నడిపితే చట్టారీత్యా నేరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వి రజిని అన్నారు సోమవారం మండల పరిధిలోని బుద్దారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడిపితే నేరమని అన్నారు బాల్యవివాహాలు నిషేధమని చట్టం ప్రకారం మైనర్లకు వివాహాలు చేయడం వారికి సహకరించిన వారిపై చట్ట ప్రకారం శిక్షార్హులని ఆమె తెలిపారు ఫోక్స్ చట్టం గురించి వివరిస్తూ ఫోక్స్ జెండర్ న్యూట్రల్ యాక్ట్ కాబట్టి మైనర్ బాల బాలికలపై లైంగిక వేధింపులు చేసిన వ్యక్తులు ఫోక్స్ చట్టం ప్రకారం శిక్షారులు అవుతారని వివరించారు విద్యార్థులు వినోద సందేశ ఆత్మకమైన నీతి కథలు వంటి పుస్తకాలు చదవడం వలన సమస్పూర్తి పెరుగుతుందని చెప్పారు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ అండ్ డిఫెన్స్ కౌన్సిల్స్ రఘు, శ్రీదేవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సాతాపూర్‌లో కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు శివ రాజేశ్వరరావు

**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండలపరిధిలోని సాతాపూర్ గ్రామం అభివృద్ధి, సంక్షేమానికి ఆదర్శంగా నిలుస్తుంది. గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ సోమవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించారు. మొద్రిపద్మ లింగస్వామికి కళ్యాణలక్ష్మి చెక్కును అందజేయగా, హలిమా సాధియా ఇమ్రాన్ దంపతుల ఇందిరమ్మ ఇంటి భూమిపూజలో ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శివ రాజేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదలకు అండ. వాగ్దానాలు కాదు వాస్తవ సేవలు. ఏడాది కాలంలోనే సాతాపూర్‌లో జరిగిన అభివృద్ధి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సులు, సీ.సీ రోడ్లు, కొత్త విద్యుత్‌సబ్‌స్టేషన్ కాంగ్రెస్ హయాంలోనే సాధ్యమైంది అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసగించింది. డబుల్ బెడ్‌రూం ఇళ్లు పేరు చెప్పి ఒక్కరికి ఇవ్వలేదు. మాటలు మాత్రమే కానీ ఒరిగిందేమీ లేదని విమర్శించారు.



కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి జూపల్లి కృష్ణారావు నాయకత్వంలో పేదల ఇళ్ల కల నిజమవుతోంది. ఇందిరమ్మ రాజ్యం నిజమైన ప్రజా పాలన అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ నారాయణరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపాలరావు, జూపల్లి యువసేన నాయకులు అరేపల్లి అర్జున్ యాదవ్, నగేష్, శేషయ్య, దొడ రాజు, దొడ రవి, బెల్లె రాముడు, జేసీబీ శివ, తిరుపతి, విజయ్ గౌడ్, రాము, ఇతర నాయకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి



**ధరూర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలో ఇందిరా మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధరూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి హాజరై ఇందిరమ్మ చీరలకు మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని మహిళల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రతి ఒక్క మహిళ మహిళా సంఘాల్లో చేరాలని మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో రకాల నిధులను విడుదల చేస్తుంది. డైలాగ్ నవీన్ కుమార్, వెంకటేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు సంతోషమ్మ మహిళా సంఘాల లీడర్లు యువ నాయకులు పురుషోత్తం రెడ్డి మాజీ సర్పంచ్ అంపన్న తిమ్మప్ప లక్ష్మన్న రంగన్న నర్సింలు పాల్గొన్నారు.

## పదరలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**పదర. సూర్యన్యూస్:** పదర మండల పరిషత్ కార్యాలయంలో ఐకెపి ఆధ్వర్యంలో సోమవారం నాడు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి సి బి ఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చిక్కుడు. అనురాధ ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ మాట్లాడుతూ ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా కోటి మంది మహిళలకు నాణ్యమైన చీరలను పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆమె అన్నారు. ఇందిరాగాంధీ జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెల 19న మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. రేషన్ కార్డు, ఆధార్ వార్డుకు సంబంధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారందరికీ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. అదేవిధంగా మన ప్రాంతంలో ఉన్నచేనేత కార్మికులకు ఇందిరమ్మ చీరలు నేచేబాధ్యత అప్పగించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో



పాటు అర్హులైన వారందరికీ నాణ్యమైన చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆమె తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని డాక్టర్ అనురాధ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పదర మండల అధ్యక్షులు రామలింగయ్య యాదవ్. సీనియర్ నాయకులు చిన్న చంద్రయ్య. అడిషనల్ డి ఆర్ డి ఓ రాజేశ్వరి. జిల్లా గ్రంథాల చైర్మన్ రాజేందర్. మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్. ఏపీఎం బాలస్వామి. తాసిల్దార్ సురేష్ బాబు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు.. అభిమానులు మహిళలు. తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీలను నమ్మించి మోసగిస్తే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదు

### - మదనాపురంలో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో చాయ్ పే చర్చ కార్యక్రమం

**మదనాపురం సూర్య:** మేమెంతో మాకు అంత రిజర్వేషన్లు కేటాయించాలని, లేదా తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమం యుద్ధమమై ఉవ్వెత్తున ఎగుస్తుందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ కోరారు. వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో రిజర్వేషన్లు ఎవరిచే భిక్షం కాదు...ఇవి మా హక్కులు చాయ్ పే చర్చ లో భాగంగా వివిధ మండలాల బీసీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలను నమ్మించి మోసం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని, జీవో 46 తీసుకొచ్చి బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా చూస్తుందని ఆరోపించారు. బీసీలకు రిజర్వేషన్లు రాజ్యాంగం బద్ధంగా రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో పెట్టి చట్టబద్ధత కల్పించాలని,అప్పుడే బీసీలకు న్యాయం చేసిన వారు అవుతారని తెలిపారు.అఖిల పక్షాన్ని తీసుకొని వెళ్లి బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీతో కొట్లాడుతారో,బీసీ ద్రోహులుగా నిలబడతారో కాంగ్రెస్ ప్రభుత్వం తేల్చుకోవాలన్నారు.బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత కల్పించే విషయమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్షంతో రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి వెళ్లి ప్రధానితో భేటీ కావాలన్నారు.వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగాన్ని సవరించే విషయమై కేంద్రంపై ఒత్తిడి పెంచాలని సూచించారు.ప్రధాని సమయం ఇవ్వకపోతే ఇండియా కూటమి తరఫున పార్లమెంట్ సమావేశాలను స్తంభింపచేయాలని కేంద్రంపై పోరాటానికి కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి ఏమి అడ్డంకులు ఉన్నాయని ప్రశ్నిస్తూ చిత్తశుద్ధితో ముందుకెళ్తే అన్ని సాధ్యమైతాయని అన్నారు.42 శాతం రిజర్వేషన్లు సాధించేంతా వరకు బీసీ ఉద్యమాన్ని ఆపే ప్రసక్తి లేదని చెప్పారు.బీసీల వాటా బీసీలకు దక్కితేనే న్యాయం జరుగుతుందనీ




సమస్యను పరిష్కరించే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ పేరుతో 10శాతం రిజర్వేషన్లు పొందుతున్న అగ్రవర్ణాలు, న్యాయంగా మనకు రావలసిన 42% రిజర్వేషన్ విషయంలో కోర్టుల మెట్లు ఎక్కి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రాజకీయంగా రావాల్సిన వాటాకు భిన్నంగా నామమాత్రంగా సీట్లు కేటాయిస్తూ, గెలుపు గుర్రాల పేరుతో అగ్రవర్ణాలకు అగ్ర తాంబూలాలిచ్చి ముందుకెళ్తున్నారని భవిష్యత్తులో బీసీల నుంచి తగిన గుణపాఠం తప్పదని ఆరోపణలు చేశారు. బీసీలు రాజకీయంగా ఎదగడానికి చట్టసభల్లో రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టే వరకు రాజీలేని పోరాటం చేయాలని, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో బీసీలు జనాభా ప్రాతిపదికన తమ వాటా సాధించడంతోపాటు విద్య, ఉద్యోగ రంగంలోనూ వచ్చేంతవరకు పోరాడాలని పలువురు బీసీ నేతలు పేర్కొన్నారు. బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్,బీసీ కుల సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ జి.రాములు యాదవ్,స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్, బీసీ సమాజ్ బూత్ పూర్ మండల కన్వీనర్ అంజనేయులు, గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జ్ గంగాధర్ ముదిరాజ్,బీసీ నాయకులు రవికుమార్, విజయ్ కుమార్ రజక,రామకృష్ణ యాదవ్,శివ శంకర్ యాదవ్, సోమశేఖర్ ముదిరాజ్,వినోద్, బలేమియా,అభి, దాసరి సంతోష్, శ్రీను పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపికైన క్రీడాకారిణి నందిని



**కల్వకుర్తి సూర్యన్యూస్:** ఈనెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలోని సోనీపా ట్‌లో జరుగుతున్న 35వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి కబడ్డీ ఛాంపియన్ షిప్‌లో క్రీడాకారిని నందిని తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొంటుందని కబడ్డీ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి, ప్రధానకార్యదర్శి యాదయ్య గౌడ్‌లు తెలిపారు. మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ క్రీడాకారిని నందినిశాలతో సత్కరించి అభినందించారు. అదేవిధంగా సెప్టెంబర్ నెలలో నిజామాబాద్ జిల్లాలోని ముప్కల్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్ షిప్ లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనందున రాష్ట్ర అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, ఇండియా కబడ్డీ జట్టు కోచ్ శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్‌నగర్ కార్యదర్శి కురుమూర్తి గౌడ్‌కు ధన్యవాదములు తెలిపారు, జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు నాగర్ కర్నూల్ జిల్లా క్రీడాకారిణి నీ ఎంపికైనందున జిల్లా డిఐఎస్‌ఓ సీతారాం నాయక్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసులు, రమేష్ మోహన్‌లాల్, డాక్య, రామన్ గౌడ్ తదితరులు అభినందనలు తెలిపారు.

## నల్లమల వాసులకు గ్రాండ్ స్లామ్ అవార్డు



**అచ్చంపేట సూర్యన్యూస్:** ఇన్స్యూరెన్స్ రంగంలో అతి ప్రతిష్టాత్మకమైన గ్రాండ్ స్లామ్ అవార్డు (2024-25)కు నల్లమల ప్రాంతం ఉమ్మడి పదర మండల కేంద్రానికి చెందిన ఇన్స్యూరెన్స్ నిపుణులు ఎద్మ శ్రీను యాదవ్, కర్నాటి శ్రీనివాసులు ఎంపిక య్యారు. ఈ మేరకు సోమవారం ఆస్ట్రేలియా దేశం సిడ్నీ నగరం వేదికగా నిర్వహించిన సమావేశంలో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ స్టీవ్ వాగ్ చేతుల మీదుగా గ్రాండ్ స్లామ్ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లమల మారుమూల ప్రాంతంలో పుట్టి ఇన్స్యూరెన్స్ రంగంలో దేశంలోనే మొదటి స్థానం సంపాదించడం చాలా గర్వంగా ఉందని అన్నారు.గ్రాండ్ స్లామ్ అవార్డును తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు అంకితమిస్తున్నట్లు తెలిపారు.తమకు అవార్డ్ రావడానికి సహకరించిన బ్రాంచ్ మేనేజర్ విద్యా శ్రీ,పార్టనర్ చానల్ సభ్యులు, అడ్వైసర్స్, సంస్థ అధికారులు,సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తమకు అవార్డు రావడం పట్ల కుటుంబ సభ్యులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టనర్ చానల్ ఇండియా హెడ్ ప్రశాంత్ పైడిశెట్టి,సౌత్ ఇండియా హెడ్ రమేశ్ లంక తదితరులు పాల్గొన్నారు.

## బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**గద్వాల ప్రతినిధి సూర్యన్యూస్:** తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలిలో అర్హులైన కార్మికులందరూ తమ పేర్లను నమోదు చేసుకుని, బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. సంక్షేమ మండలి బీమా పెంపు అవగాహన సదస్సు కార్యక్రమం కు సంబంధించిన కరపత్రాలు, గోడపత్రికలను కలెక్టర్ చాంబర్లో సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో సహజ మరణం పొందిన కార్మికులకు రూ. లక్ష బీమా అందుతుండగా, ప్రస్తుతం రూ.2 లక్షల బీమా డబ్బులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రమాదవశాత్తు మరణించే వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలకు బీమా పెంచడం జరిగిందన్నారు. సహజ మరణానికి సంబంధించి లేబర్ గుర్తింపు కార్డు, ఆధార్ ఒరిజినల్ కార్డు, మరణ ధ్రువీకరణ పత్రం, నామిని ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం కాపీ, ప్రమాద మరణానికి సంబంధించి అదనంగా ఎఫ్ఐఆర్ కాపీ, పోస్టుమార్టం రిపోర్టును మీ%-%సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని, లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి వేణుగోపాల్, అబ్రహం పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత

### - చీరల పంపిణీలో పాల్గొన్న కలెక్టర్ ఆదర్శ సురభి







**గోపాలపేట సూర్య:** రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధా న్యత ఇస్తుందని మహిళా శక్తి పథకాలలో భా గంగా మహిళలకు చీరలు పంపిణీ చేసిఆత్మ గౌరానికి ప్రతీకగా నిలుస్తుం దని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలిసి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొ న్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నా రు ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితప్రయాణం ఫైల్‌పైన సంతకం చేయడం జరిగిందన్నారు ఇందిరా మహిళాశక్తి పథకం లో భాగంగా మహిళలకు సారే పంపిణీ కార్య క్రమం నిర్వహిస్తుందన్నారు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలువారి ఆత్మగౌ రానికి ప్రతికగ నిలుస్తున్నాయని అన్నారు సిరిసిల్ల నేత కార్మికుల ద్వారా నేషన చీరలను మహిళలకు పంపిణీ చేస్తుందని తెలిపారు 18 సంవత్సరాలు వయసు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు మహిళలకు ఇస్తున్న చీరలు చాలా నాణ్యమైవని రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు ఉండాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని గుర్తు చేశారు వనపర్తి నియోజకవర్గం కి తొలి విడతలో 3500 ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు టిఆర్ఎస్ పాలనలోగత పదేళ్లలో ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులను అందజేసిందని చెప్పారు అంతేకాకుండా రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం అందిస్తున్నట్లు గుర్తు చేశారు మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులు చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు వేసి మౌలిక సదుపాయాల పనులు ఇవ్వడం జరిగింద న్నారు పెట్రోల్ పంపులు ఆర్టిసి బస్సులకు యజమానులు మహిళా శక్తి క్యాంటీన్లు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పేదలకు తెల్ల రేషన్ కార్డులు సన్నబియ్యం వంటి అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు అదే విధంగా త్వరలోనే జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మహిళా సమైక్య భవనం త్వరలో పూర్తికానునట్లు తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మహిళ లకు నాణ్యమైన చీరలు అందజేస్తుందని చెప్పారు ఈ చీరలను ప్రతి జిల్లా నుంచి మహిళా సమాఖ్య అధ్యక్షులు హైదరాబాద్ కు వెళ్లి ఎంపిక చేయడం జరిగిందని అన్నారు ఈ చీరలను రూపొందించడం కోసం పదివేల మంది నేతలు శ్రమించారని కలెక్టర్ గుర్తు చేశారు జిల్లాలో మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి చీర ఇవ్వడం జరుగుతుందని సంఘంలో లేని మహిళలను సైతం సంఘంలో చేర్చుకొని చీర లు ఇవ్వడం జరిగిందన్నారు నారాయణపేట జిల్లాలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేసిన విధంగా నే పెబ్బేర్లో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఉమాదేవి అదనపు డిఆర్డిఓ సుజాత డిప్యూటీ కలెక్టర్ రంజిత రెడ్డి తాసిల్దార్ తిలక్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్ మహిళా సమైక్య అధ్యక్షురాలు స్వరూప ప్రజాప్రతితులు తదితరులున్నారు.

# ఆరుగ్యారంటీలను విస్మరించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం

- రైతులకు గని బ్యాగుల ఇవ్వడంలో విఫలం వడ్లు కొనుగోలులో విఫలం
- గత సీజన్ బోనస్ ఊసే లేదు రైతు భరోసా లేదు
- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి.రాము



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** గత శాసనసభ ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరుగ్యారంటీలను అమలు విస్మరించందని ఇది ప్రజలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేనితనానికి నిదర్శనమని సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి. రాము ప్రభుత్వాన్ని ఏద్దేవా చేశారు. మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌక్ నుండి ర్యాలీ నిర్వహించి, కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాకు హాజరై ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఆత్రుతతో నాటి ప్రతిపక్ష కాంగ్రెస్ రేవంత్ రెడ్డి వేలాది హామీలను ఇచ్చి అధికారం లోకి వచ్చిన తరువాత ప్రభుత్వం బడ్జెట్ లేదనే సాకుతో హామీలను తుంగలో తొక్కుతున్నది ఓడ ఎక్కిన తరువాత ఓడమల్లన్న ఓడదిగిన తరువాత బోడ మల్లన్న అన్న సామెతగారేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నాడు అన్నారు. ముఖ్యంగా రైతులు తమ పంటలను అమ్ముకోడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. గని బ్యాగులు లేక పంటలు కొనుగోలు కేంద్రాలకు ఎలా తరలించాలో ఎలా అమ్ముకోవాలో తోచలేని పరిస్థితులల్లో ఉన్నారు . వరికి బోనస్ ఐదు వందలు ఇస్తామని, రబీపంట బోనస్ ఇప్పుడి వరకు రాలేదు. పత్తిని సీసీఐ కొంటామని చెప్పి అనేక అంక్షలు పెట్టింది. సులువుగా అమ్ముకోవడానికి రానంత ఇబ్బదులు రైతులను పెడుతున్నారు. అర్హులు అయిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఇవ్వడం లేదు. ఇచ్చిన ఇండ్లకు ఉచిత ఇసుక అని చెప్పిన ఎక్కడ అమలు కావడం లేదు. బిల్లులు సకాలంలో రాక లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని, గుహ లక్ష్మి కింద మహిళకు రెండు వేల ఐదు వందలు ఇస్తామని, వ్యవసాయ కార్మికులకు ఏడాదికి పన్నెండు వేలు ఇస్తామనీ అన్నారు. వృద్యాప్య పెన్షన్ ప్రతిఒక్కరికి రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన ఇలా ఎ ఒక్క హామీ కూడా సక్కగా అమలు చేయడం లేదు. వీళ్ళ చేతగాని తనాన్ని గతప్రభుత్వం పై నెట్టివేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజల అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలు తక్షణమే ఎలాంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ధర్నాఅనంతరం అదనపు కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ ర్యాలీ, ధర్నాకు సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కె. కాశీనాథ్ అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు జయ, బోయిన్ పల్లి రాము, యాదగిరి, బి.నర్సింహా, రామకృష్ణ, డివిజన్ నాయకులు చెన్నారెడ్డి, ప్రశాంత్, నారాయణ, హాజీ, అంజి, జి.వెంకట్రాములు పట్టణ కార్యదర్శి కెంచి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టెట్ మినహాయించాలనికోరుతు యంపి మల్లు రవికి వినతిపత్రం



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** టెట్ మినహాయింపు కోరుతూ తపస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పార్లమెంటు సభ్యుడు మల్లు రవికి వినతిపత్రం అందజేశారు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (%భూఖూ%) నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని కలిసిటెట్ పై రానున్న శీతాకాల పార్లమెంట్ సమావేశంలో 2009 సంవత్సరమునకు ముందు నియామకమైన ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఉండే విధంగా పార్లమెంటులో ప్రస్తావించి ఇటీవలసుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై పార్లమెంటులో అమెండ్మెంట్ చేసే విధంగా చూడాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, నాయకులు నాగరాజు, లక్ష్మణ్, విజయ్ రెడ్డి, ప్రదీప్ తిరుపతి రెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి, రాజశేఖర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో సబ్సిడీ వరి విత్తనాలు



**ఉప్పునుంతల, సూర్యన్యూస్:** జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా మండలానికి వరి రకం కేఎన్ఎమ్%-%1638 25 కిలోల బస్తాలు సబ్సిడీ ధరకు మొత్తం 120 బస్తాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్ తెలిపారు.సబ్సిడీ ప్రయోజనం పొందడానికి పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ వివరాలు జతపరిచి దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించారు.విత్తనాల బస్తాలు మండలంలోని ప్రాథమిక సహకార సంఘం (పిఏసిఎస్) కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని, అర్హులైన రైతులు తీసుకోగలరని వ్యవసాయ అధికారి కోరారు.

## మట్టి రోడ్డుకు మరమ్మతులు

### - జెసిబీతో మట్టిరోడుకు మరమ్మతులు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



**చారకొండ,సూర్య న్యూస్:** మండలంలోని శిరసన గండ్ల నుంచి మాడుగుల మండలం అందుగుల గ్రామానికి వెళ్లే మూడు కిలోమీటర్ల మేర మట్టి రోడ్డుకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కళ్ళు సురేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి జెసిబితోమరమ్మతులు చేయించారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ. 2 లక్షల, 40 వేలు మంజూరు కావడంతో శిరసనగండ్ల నుంచి అందుగుల వరకు మట్టి రోడ్డుకు మట్టి పోయించి మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన కంప చెట్లను తొలగించినట్లు తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో శిరసనగండ్ల గ్రామాన్ని మరింత అభివృద్ధి చేపడతామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుగుల కృష్ణయ్య, బత్తిని సిద్ధార్థ రెడ్డి, చలపతి రెడ్డి, అందుగుల యాదయ్య, గార్లపాటి రవి, ఎన్నమల్ల చెన్నయ్య, రామస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి రూ.1.16 లక్షలు విరాళం



**చారకొండ,సూర్య న్యూస్:** మండలంలోని జేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణ అభివృద్ధికి వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు రూ. 1.16 లక్షలు (1లక్ష 16వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్ రావును శాలువతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నృపాల్ నాయక్, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సాయి కుమార్, మాజీ వార్డు సభ్యులు వెలిజాల వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు పోలీస్ వెంకట య్య, కిరణం పాపు వెంకటయ్య, లైన్ మెన్లు వెంకటయ్య, శ్రీనివాసులు ఆర్టీసీ సైదులు, రమేష్, పరుశురాం, నరేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ మహిళలకు ఇందిరమ్మ డెయిరీ పథకం ప్రొసీడింగ్స్ పంపిణీ



**పాలమూరు సూర్య న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా మహిళలఆర్థిక సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా మైనార్టీ ఇందిరమ్మ డెయిరీ పథకం కింద ప్రొసీడింగ్స్‌లను సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్ లబ్దిదారులైన మైనార్టీలకు పత్రాలను అందజేశారు. కొడంగల్ నియోజకవర్గంలోని (625) మైనారిటీ దరఖాస్తుదా రులకు ఇందిరా డెయిరీ / గొర్రెల పెంపకం పైలట్ ప్రాజెక్ట్ అమలు కోసం రూ.10.00 కోట్లు (రూ. పది కోట్లు ) మొత్తం కోసం ఆర్థిక సహాయ పథకం కింద ప్రతి లబ్ధిదారునికి రూ.2.00 లక్షల యూనిట్ ఖర్చుతో 80 శాతం సబ్సిడీతో టీజీఎంఎఫ్సి నుండి రూ.1.60 లక్షలు, మిగిలిన 20శాతం బ్యాంకు రుణంగా పొందే అవకాశం ఉంటుంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# మంత్రి వాకిటి శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే చిట్టెం ఘాటు విమర్శలు



**మక్తల్ సూర్య న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మంత్రి వాకిటి శ్రీహరి పై ఘాటు విమర్శలు చేశారు. పట్టణ కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసులకు భయపడే వ్యక్తులము కాదని రైతుల కోసం ఎన్ని కేసులు పెట్టిన భరిస్తామని జైల్లోకి వెళ్ళడానికైనా సిద్ధమని స్త్రీలను కించపరుస్తూ మాట్లాడతారా వాష్ రూమ్స్ అనే పదం పలకడానికి రాదా అంటూ ప్రశ్నించారు. వినాయకుడు, దుర్గామాత, బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువు పక్కన టాయిలెట్స్ కడతారా... ఆ టాయిలెట్స్ మురుగంత ఎక్కడికి వెళుతుంది. అవి తిన్న చేపలు ఏమవుతాయి. ఆ చేపలను మళ్లీ ఎవరు తినాలి అంటూ ఎదురు దాడికి దిగారు. సర్పంచ్ నుంచి మంత్రిదాకా వెలగబెట్టిన పదవుల్లో ఎంత వరకు మక్తల్ నియోజకవర్గంను అభివృద్ధి చేశారో చెప్పాలంటూ ఆయన అన్నారు. అభివృద్ధికి ఎక్కడికి రమ్మంటే అక్కడికి సై అంటే సై అన్నారు. చెరువు కట్టపై కుర్చుని మాట్లాడుదాం రా అంటూ సవాల్ విసిరారు. చెరువు కట్టపై జరుగుతున్న నిర్మాణాలకు ఎటువంటి శాఖల నుండి అనుమతులు లేవని తెల్పి చెప్పారు.రైతులకు మద్దతుగా సంఘీభావం తెలిపితే కేసులు నమోదు చేస్తారా ఇదేం అరాచకం అని ప్రశ్నించారు. మీరు రూలింగ్ లో లేనప్పుడు ధర్నాలు చేస్తే బి ఆర్ఎస్ పార్టీ అలానే చేసిందా అని ప్రశ్నించారు. అనవసరంగా మాట్లాడితే మాటపడబోమనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్, పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు పెద్దపీట వేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

### - మహిళా శక్తి చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**గద్వాల సూర్య న్యూస్ :** సోమవారం గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని ఆలూరు గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యతస్తు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది. అదేవిధంగా వివిధ రంగాలలో కూడా మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ మహిళలు ఆర్థికంగా ఎదగాలి మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం అన్ని విధాలుగా ఆర్థికంగా ఎదుగుతుందని తెలిపారు . మహిళా పొదుపు సంఘంలో ప్రతి ఒక్కరు సభ్యులుగా ఉండాలి సభ్యులుగా లేనివారు కూడా త్వరలో సభ్యులుగా ఏర్పడి గ్రామ మహిళా సంఘం లో చేరి మహిళా సంఘాలు ద్వారా కుటీర వ్యాపారస్తు మహిళలు అభివృద్ధి చెందాలి సీఎం చెప్పినట్లు మహిళలను కోటీశ్వరులను చేసే విధంగా మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళలు కోటీశ్వరులుగా కావడం జరుగుతుందని తెలిపారు. ఒకప్పుడు మహిళలు బ్యాంకులకు వెళ్లాలన్న ఇబ్బంది పడే వారిని, గత 15, 20 సంవత్సరాలుగా మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఏర్పాటై ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తుండడంతో ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. ఈ రుణాలతో పిండి గిర్నీల ఏర్పాటు, ఆహార ఉత్పత్తుల తయారీ, ట్రాక్టర్స్, వరి కోత యంత్రాలు కొనుగోలు చేసి అద్దెకివ్వడం, ఇతర వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారన్నారు. మహిళా సంఘాల సభ్యులు దీని నిర్వహణతో నెలకు సుమారు రూ.3 లక్షల ఆదాయాన్ని అర్జించవచ్చు అన్నారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు నడిపేందుకు వీలుగా, వీటిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తుందని, ఫలితంగా మహిళలు బస్సుల యజమానులుగా మారుతున్నారని, పెట్రోల్ బంకుల నిర్వహణ తో కూడా లాభాలు అర్జించవచ్చని పేర్కొన్నారు. మహిళలు వివిధ వృత్తులు, వ్యాపారాలకు సంబంధించి ప్రావీణ్యం పొందేలా గద్వాలలో త్వరలోనే మహిళ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారికి ఉచిత బస్సు ప్రయాణ అమలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళా సంఘాల సభ్యులందరూ వివిధ సమావేశాలు నిర్వహించుకున్న సందర్భాల్లో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చీరలను ధరించాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకే తెల్ల రేషన్ కార్డు కలిగిన 18 ఏళ్లు నిండిన ఆడపడుచులు అందరికీ ఇందిరమ్మ చీరలను ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల్లో లేని ఇతర ఆడబిడ్డలను కూడా సంఘాల్లో చేరేలా ప్రోత్సహించాలని, ఫలితంగా కుటుంబ నిర్వహణలో మహిళలు కీలక శక్తిగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. మహిళలను ప్రోత్సహిస్తే ఏ రంగంలోనైనా రాణిస్తారని, ఫలితంగా వారి కుటుంబ అభివృద్ధితోపాటు దేశ ప్రగతిలో ముఖ్య భూమిక వహిస్తారనడంలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్, పిఏసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడు, నాయకులు నర్సన్ గౌడు, మేస్త్రీ తిమ్మప్ప, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయి

### - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్





**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** యువతలో క్రీడా స్పూర్తిని పెంచుతూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో క్రీడలు ప్రముఖ పాత్ర వహిస్తాయనీ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఫ్రెండ్లీ మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సోమవారం స్థానిక మినీ స్టేడియం గ్రౌండ్ లో రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు.టోర్నమెంట్ ప్రారం భోత్సవ కార్యక్రమంలో ఎస్పీ క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్‌వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించి, స్వయంగా క్రికెట్ ఆడి ఆటగాళ్లతో కలిసి క్రీడా వాతావరణాన్ని మరింత ఉత్సాహ భరితంగా మార్చారు. ఎస్పీబ్యాటింగ్ చేయడంతో స్టేడియంలో హర్షధ్వానాలు మార్మోగాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ"క్రీడలు క్రమశిక్షణ, టీమ్‌వర్క్, సహనాన్ని పెంపొందిస్తాయి. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇచ్చే క్రీడలు యువతనీ సరైన దిశగా నడిపిస్తాయి. యువతలో ప్రతిభను వెలికితీయడం, మంచి వ్యక్తిత్వాన్ని నిర్మిం చడం కోసం ఇలాంటి టోర్న మెంట్లు ఎంతో ముఖ్యమని" అన్నారు.ఈ ఫ్రెండ్లీ మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో జిల్లా వ్యాప్తంగా 30 టీమ్స్ పాల్గొం టుండటంతో పాటు మీడియా రెవెన్యూ, పోలీసు, మీడియా, డాక్టర్లు, లాయర్ కూడా పాల్గొ నడం విశేషం. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని యువత టీమ్‌లు పోటీపడుతున్న ఈ వేదిక ద్వారా ప్రతిభావం తులైన క్రీడాకారులు, ఫ్రెండ్లీ వాతావరం అలవడుతుందని ఎస్పీ పేర్కొన్నారు. క్రీడాకారు లు ఎల్లప్పుడూ క్రీడాస్పూర్తిని, నైతిక విలువలను, శాంతి– పరస్పర గౌరవ భావనను పాటించాలని సూచించారు. యువతను మత్తు పదార్థా లకు దూరంగా ఉంచి, క్రీడల వైపు దారి చూపడం ఇప్పుడు అత్యవసరం. ఇలాంటి కార్య క్రమాలు వారికి సరైన దృక్ప థం, ఆరోగ్యకరమైన జీవన శైలి అందించడానికి గొప్ప సాధనం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, క్రీడాకారులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
25 నవంబరు 2025

## వందే మాతరం గేయం ఒక స్ఫూర్తిదాయక మంత్రం.




**గద్వాల సూర్య న్యూస్:** వందే మాతరం గేయం రచించి 150 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా గద్వాల పట్టణంలోని ప్రభుత్వ అభ్యసన (ప్రాక్టిసింగ్) ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమ జిల్లా కన్వీనర్ శ్యామ్ రావ్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య ,జిల్లా బీజేపీ అధ్యక్షులు రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ బ్రిటిష్ వారి పాలనలో దేశ ఐక్యత, స్ఫూర్తిని నింపిన వందేమాతరం గేయం అని ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా ఎంతో మంది మహనీయులు వందే మాతరం అని నినదించి ప్రాణ త్యాగాలు చేశారని ఆయన గుర్తు చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి నిర్ణయంతో ప్రతి స్కూల్, కాలేజ్ ముఖ్య కూడలిలో వందేమాతరం కార్యక్రమం చేపట్టి వందే మాతరం ద్వారా ఐక్యతను చాటాలని పిలుపు నిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కిష్టన్న, మరియు శివ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ సూర్యన్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని స్థానిక ఎస్సి కాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగండ్ల నాగప్ప సతీమణి నల్లగండ్ల కిష్టమ్మ మరణించింది. ఈవిషయాన్ని తెలుసుకున్న సూర్య చంద్ర ఫౌండేషన్ అధినేత నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి వారి స్వగృహంకి వెళ్లిపార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగినది.వారి కుటుంబానికి ఎల్లప్పుడూ కూడా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా తెలిపారు.ఈ కార్యక్రమంలో మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్.యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె ఆంజనేయులు.చెన్నయ్య , తీర్మలయ్య, గోపాల్, పొలెమోని రామకృష్ణ, టైసన్ రఘు, బోయ వెంకటేష్,సీమ కమల్, ఆంజప్ప బోయ రాములు, శివ, సుదర్శన్ రెడ్డి, రఘు యాదవ్, బోయ రఘు, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక ఇందిరమ్మ చీరలు. యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్



**లింగాల సూర్య న్యూస్ :** మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే తెలంగాణ రాష్ట్రం పురోభివృద్ధి చెందుతుందని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు. సోమవారం దారారం గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు.మహిళల ఆత్మకౌరవానికి ప్రతికగా ఇందిరమ్మ చీరలను పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ, వారి పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రతి మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ స్ఫూర్తితో ఉక్కు మహిళగా ఎదగాలని కోరారు.తెలంగాణ ఆడ బిడ్డలకు ప్రభుత్వం తరపున సారీ పెట్టి గౌరవించాలని ఉద్దేశంతో కోటి మంది ఆడ బిడ్డలకు కోటీ చీరలు పంపిణీ చేస్తున్నాదన్నారు.స్వయం సహాయ సంఘాల మహిళలతో పాటు తెల్ల రేషన్ ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర ఇస్తున్నమని తెలిపారు. దారారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల జనార్దన్, మూడవత్ దస్తగిరి, యాదవుల సంఘము అధ్యక్షులు బుడ్డయ్య, మారేడి యాదయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ గ్రామంలో నూతన విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు మడ్డి ఇమాన్ గౌడ్.

**- జూపల్లి నాయకత్వం, సూర్య ప్రతాప్ గౌడ్ కృషి మరికల్‌కు నూతన సబ్‌స్టేషన్ మంజూరు.**

**- 3.20 కోట్లు మంజూరు మరికల్ గ్రామానికి చారిత్రాత్మక అభివృద్ధి.**

**ప్రజల సమస్యలపై స్పందించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాజీ సర్పంచి పుట్ట కృష్ణవేణి రాములు.**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని మరికల్ గ్రామంలో 30 ఏళ్లుగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని, కాంగ్రెస్ యువ నాయకుడు మడ్డి ఇమాన్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు, మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ చర్యల ఫలితంగా గ్రామానికి రూ.3 కోట్లు 20 లక్షలు 20 వేల రూపాయల వ్యయంతో 33/11 కె.వి నూతన సబ్‌స్టేషన్ మంజూరు కాగా, పనులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడ్డి ఇమాన్ గౌడ్ మాట్లాడుతూ మరికల్ గ్రామ ప్రజలు మూడు దశాబ్దాలుగా కరెంట్ సమస్యలతో తీవ్ర కష్టాలు పడ్డారు. పంటల సాగు, చిన్న వ్యాపారాలు, విద్యార్థుల చదువు అన్నీ సమస్యలతో నిండిపోయాయి. గత ప్రభుత్వాలు చూసినట్లే చూసాయి. మన సూర్య ప్రతాప్ గౌడ్ గ్రామ సమస్యను మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే, గ్రామం కోసం భారీ నిధులు మంజూరు చేయించడం మా గ్రామానికి కలల సాకారమే అని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే అభివృద్ధి, ప్రజల సమస్యలకు వెంటనే స్పందించడం పరిష్కారం చేసి చూపిస్తుందన్నారు. మరికల్ గ్రామం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతుందంటే కారణం జూపల్లి కృష్ణారావు నాయకత్వం, సూర్య ప్రతాప్ గౌడ్ నిరంతర శ్రమ అని అన్నారు.గ్రామ ప్రజలు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి జూపల్లి కృష్ణారావు కి, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుట్ట కృష్ణవేణి, రాములు, ఎండి హబీబ్, మారోజు నరేంద్ర చారి, మాజీ వార్డు మెంబర్ పుట్ట చిన్నయ్య, కుమ్మరి చిన్న కాశన్న, పుట్ట మల్లేష్, కావాలి సురేష్, కాకం పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి

### - జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** జిల్లా పోలీస్ కార్యాలయం నందు గ్రీవెన్స్ డే నిర్వహణ. జిల్లా నలుమూలల నుండి విచ్చేసి, నేరుగా ఎస్పీకి సమస్యలు తెలియజేసిన ఫిర్యాదుదారులు. బాధితుల సమస్యల పట్ల బాధ్యతగా వ్యవహరించి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్., అధికారులను ఆదేశించారు. పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీకి, జిల్లా నలుమూలల నుండి సుదూర ప్రాంతాల వారు నేరుగా ఫిర్యాదులను సమర్పించి వారి సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను తెలియజేసిన వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి ఫిర్యాదుల పట్ల వారి సమస్యల పట్ల వెంటనే సిబ్బందిని కేటాయించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదులలో పొలానికి సంబంధించి - 7, గొడవలకు సంబంధించి - 2, భర్త హారాస్మెంట్ సంబంధించి - 2, ప్లాట్ ఇష్యూ సంబంధించి - 1, దొంగతనం సంబంధించి - 1, ఇతర విషయాలకు సంబంధించి - 3, మొత్తం 16 ఫిర్యాదులు అందాయి అని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ డి.ఎస్పీ. వై మొగిలయ్య, గద్వాల్, అలంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టి. శ్రీను, జి. రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు కోటేశ్వరాలుగా ఎదగాలనేది ప్రభుత్వ లక్ష్యం....

### - ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం...,

### - కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్....



**నర్వ సూర్య న్యూస్:** కోటీశ్వరులుగా ప్రతి మహిళలు ఎదగాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ అన్నారు, సోమవారం నర్వ మండల మహిళా సమాఖ్య భవనంలో ఏర్పాటు చేసిన ఇందిరా శక్తి మహిళా శక్తి చీరల పంపిణీ సంబురాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో మహిళలకు పంపిణీ చేసిన నాణ్యతలేని చీరలను పొలాలకు జంతువుల బెదడకు పంట పొలాలకు భద్రతగా పనికి వచ్చాయే తప్ప ఏ ఒక్క మహిళ కూడా చీరలను కట్టుకున్న దాఖలాలు లేవు అన్నారు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక డిజైన్ తో తయారు చేయించిన ఈ మంచి చీరలను ఆడపడుచులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, నర్వ మండలంలోని 6,124 మంది మహిళలు ఉన్నప్పటికీ, 5140మందికి చీరల పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు, ప్రత్యేక నిధులతో మహిళా సంఘాల అభివృద్ధికి నిధులను కేటాయిస్తుందన్నారు, అదేవిధంగా ప్రత్యేకంగా ప్రతి మహిళ తప్పకుండా బాత్రూములను కట్టుకోవాలని కోరడం జరిగింది. అంతకంటే ముందు ఏపీఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి సంబరాల సందర్భంగా మండలానికి ఒక కోటి 84 లక్షల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు, ఈ నిధులను అత్యంత నిరుపేద కుటుంబాల సభ్యులకు జీవనోపాధి చిన్న తరహా పరిశ్రమల కు అర్హులైన వారికి అందించి వారిని ఆర్థికంగా ఎదిగేలా దోహదపడతాయన్నారు, మహిళా సంఘాల సభ్యులు స్కిల్ డెవలప్మెంట్ యూనిట్ల ద్వారా పంపిణీ చేసి వారికి ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడతాయి అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ మల్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను కోటేశ్వరులుగా చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యం ఉంది అని తెలిపారు. ప్రతి మహిళ తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. మహిళా సంఘాలలో లేని వారిని సంఘాలలో చేరాలని తెలియజేశారు. ఏవో అఖిల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శరణప్ప, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఏపీఎం చంద్రశేఖర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు మరియు కార్యవర్గం కవిత, రోజా, సంతోష, సీసీ గంగాధర్, మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ అమృత, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నర్వ వివో. ఓబీలు, వివో ఏలు, మండల మహిళా సమాఖ్య సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**బిజినపల్లి సూర్య న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన గుడిసె నాగయ్య 50. అనే వ్యక్తి అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు మృతుని కుటుంబాన్ని జర్నలిస్టు కరిగళ్ళ లలిత సుదర్శన్. సోమవారంనాడు పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారువారి వెంటబీసం గోపాల్, కృష్ణయ్య, పరుశరాములు, రాములు, బాలస్వామి, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్



**లింగాల, సూర్య న్యూస్:** మండల తహసీల్దార్ వెంకటేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తాసిల్దారుగా పనిచేస్తున్న పాండు నాయక్ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంకు బదిలీపై వెళ్ళగా అక్కడి నుండి వెంకటేష్ బదిలీపై లింగాలకు వచ్చారు. నూతన తహసీల్దార్ కు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ మర్యాదపూర్వకంగా కలిసి తహసీల్దార్ కు పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తాసిల్దారు వెంకటేష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దారారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్దన్, దస్తగిరి,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బేసిక్ లైవ్ సపోర్ట్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి. డాక్టర్ జె. వివేకానంద





**కల్వకుర్తి సూర్యన్యూస్:** బేసిక్ లైఫ్ సపోర్ట్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ జె, వివేకానంద తెలిపారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని వికాస్ ఎక్సలెంట్ హైస్కూల్లో నిర్వహించిన లెట్స్ సేవ్ లీవ్స్ టుగెదర్ అవగాహన కార్యక్రమం విజయవంతమైంది. అకస్మాత్తుగా ఎవరికైనా పడిపోవడం, శ్వాస ఆగిపోవడం, రోడ్డు ప్రమాదాల్లో మొదటి కొన్ని నిమిషాల్లో ఎలా స్పందించాలి, ఎలా సహాయం చేయాలి వంటి విషయాలను డాక్టర్ వివేకానంద విద్యార్థులకు డెమో చేసి వివరించారు. ప్రతి ఒక్కరికి ప్రాణ రక్షణ గురించి కనీస అవగాహన కలిగించడం తమ లక్ష్యమని డాక్టర్ వివేకానంద తెలిపారు, విద్యార్థులు అడిగిన కొన్ని సందేశాలను ప్రాక్టికల్ గా చేసి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు, అత్యవసర సమయంలో మనోధైర్యం ఎంతో అవసరమని విద్యార్థులకు సూచించారు, ఈ అవగాహన కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## మిత్ర స్ఫూర్తి ఫ్రేమ్స్ పోస్టర్ ఆవిష్కరణ




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చేతుల మీదుగా సోమవారం మిత్ర స్ఫూర్తి ఫ్రేమ్స్ పోస్టర్ ను ఆవిష్కరించారు. విద్యా రంగం లో కృషి చేసిన మహనీయుల ఫోటో, బయోగ్రఫీ ని ఫోటో ఫ్రేమ్స్ రూపం లో ప్రతి పాఠశాల లోని తరగతి గదిలో ఏర్పాటు చేయడం మిత్ర స్ఫూర్తి ఫ్రేమ్స్ ప్రధాన ఉద్దేశమని ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ నేత తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే మహనీయుల జీవన స్ఫూర్తి, చరిత్ర, ధర్మం, సేవా భావం వంటి విలువలను తెలుసుకుని భవిష్యత్తులో సమాజం పట్ల బాధ్యతగల పౌరులుగా ఎదగడం మిత్ర స్ఫూర్తి ఫ్రేమ్స్ లక్ష్యమన్నారు, ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉప్పల



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామానికి చెందిన బచ్చలకూర గెలవమ్మ, అదేవిధంగా తోటపల్లి గ్రామానికి చెందిన ఆయిల దశరథం అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఇరు కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సోమవారం తక్షణం మూడు వేల రూపాయల నగదును తన అనుచరుల ద్వారా అందజేశారు. ఆపదలో ఉన్న పేద ప్రజలకు ఉప్పల వెంకటేష్ తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తాళ్ళ సురేష్ గౌడ్, కంపిల్లా భీమ్, దారమోని గణేష్, మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, వర్కల్ల దేవయ్య, ఐలా శేఖర్ గౌడ్, ఈశ్వరయ్య, వెంకటయ్య, మల్లేష్, రత్నం, కృష్ణయ్య, దేవయ్య, గోపాల్, మల్లయ్య, మల్లేష్, సంజీవ్, పర్వతాలు తదితరులు ఉన్నారు.

## డిసిసి జనరల్ సెక్రెటరీ సిరాజ్ మహమ్మద్ మండల అధ్యక్షుడు జగన్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి చీరాల పంపిణి



**అలంపూర్ సూర్య న్యూస్ :** సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం,మానవపాడు మండల కేంద్రంలో మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో ఏఐసీసీ సెక్రటరీ అలంపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశానుసారం, ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను డీసీసీ జనరల్ సెక్రటరీ సిరాజ్ మొహమ్మద్, మానవ-పాడు మండల అధ్యక్షులు ఎం. జగన్మోహన్ నాయుడు మరియు మహిళా సంఘాల అధ్యక్షురాలు మరియు మహిళ సభ్యులు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ, పంచాయతీ సెక్రటరీ శివశంకర్, ఎం. పరమేష్ నాయుడు, యూ మల్లేష్, యూ.శేఖర్ జగ్గల శీను. జె ప్రభాకర్, క్రాంతి కుమార్,తలారి వెంకటన్న వెంకట రాముడు, జే ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ బృందం పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో సోమవారం 5వ వార్డు నందు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ఎనుముల రజనికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైనది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు భూమి పూజ చేశారు. ఇందిరమ్మ ఇది నిర్మాణాలు త్వరగా పూర్తిచేస్తే నిధులు మంజూరు చేస్తామని సంబంధిత నాయకులు అధికారులు తెలిపారు. ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ఈ ర్ధన్నె శ్రీనివాసులు, గాలి పంపు శ్రీనివాసులు ,ఎండి జాంగిర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు హమాలి అంజి , ఎం డి అబ్బుల్లా ,బాల మన్యం ,వార్డు అధికారులు అశోక్ , దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని పుటాన్ దొడ్డి గ్రామపంచాయతీ ఆవరణలో మహిళా సంఘం సభ్యులకు ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరూ కూడా ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళా సంఘం సభ్యులకు ప్రభుత్వం ఆర్థికంగా అభివృద్ధికి వడ్డీలేని ఋణాలు ఇస్తుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మహిళా అధ్యక్షురాలు వివిధ మహిళా సంఘం సభ్యులు %d% కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## ఓపెన్ నేషనల్ మేరిటల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ 2025 లో కృష్ణవేణి స్కూల్ కి మొదటి బహుమతి





**మద్దూరు సూర్య న్యూస్ :** ఓపెన్ నేషనల్ మేరిటల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ 2025 లో భాగంగా ఈగల్ క్యుంగ్ ఫూ మెరిటల్ ఆర్ట్స్ అ కా డ వి ు రంగారెడ్డి జిల్లా కొత్తూరులో నిర్వహించిన ( కథ) లో స్థానిక కృష్ణవేణి హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం మద్దూర్ విద్యార్థి బి .ఉషారాణి మొదటి బహుమతి సాధించింది .అలాగే వివిధ విభాగాలలో బి .రాజేశ్వరి మరియు లాస్య లు ద్వితీయ బహుమతులు సాధించారు .అని పాఠశాల కరాటే మాస్టర్ తాయప్ప తెలియజేశారు .బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సి .శ్రీనివాస్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,స్వరూప, హనుమంతు, సంజీవ్ ,శేఖర్ ,రజిత ,శ్వేత మొదలైన వారు అభినందించారు.

## సదర్ సయ్యాట కు ఎంపి ,అరుణ, ఎస్పీ కలెక్టరు లకు ఆహ్వానం -అఖిల భారత యాదవ సంఘం నాయకులు రఘువీర్ యాదవ్





**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఈ నెల 27 వ తేదిన నారాయణ పేట పట్టణంలో సదర్ సయ్యాట కార్యక్రమానికి పాలమూరు ఎంపి డికె అరుణ ను అదేవిధంగా జిల్లా ఎస్పీ వినీత్ ను జిల్లా కలెక్టర్ శిక్ష పట్నాయక్ లను కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది అ ఖి ల భా ర త యాదవ మహాసభ నాయకులు రఘువీర్ యాదవ్ కలిసి ఆహ్వానించారు అదే విధంగా బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శివకుమార్ రెడ్డి లను భీష్మ రాజ్ ఫౌండ్ షన్ కూడా కలిశారు కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
25 నవంబరు 2025

# నాలుగు నియోజకవర్గాల్లో వడ్డీ లేని రుణాల మహోత్సవం

### - స్థానిక ఎమ్మెల్యేల చేతుల మీదుగా రేపు రుణాల పంపిణీ
### - మహిళలకు వడ్డీలేని రుణాలు
### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా మహిళల ఆర్థిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం రేపు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి ఈ కార్యక్రమాన్ని కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి వంటి నాలుగు ప్రధాన నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరచడాన్ని అత్యంత ప్రాధాన్యంగా చూస్తోందని తెలిపారు. ప్రతి మహిళను కోటీశ్వరురాలిగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. మహిళలు స్వయం సమృద్ధి సాధిస్తేనే గ్రామాలు, నగరాలు, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయి, రాష్ట్ర ప్రభుత్వం అందుకే వడ్డీ లేని రుణాల రూపంలో అందిస్తున్నాం అని చెప్పారు. మహిళల స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. దీనిలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాకు మొత్తం 9 కోట్లు 57 లక్షల రూపాయలు విడుదల చేయబడినట్లు వెల్లడించారు. ఈ నిధులను మహిళల వ్యాపార అభివృద్ధికి, చిన్న చిన్న ఆర్థిక కార్యకలాపాలకు సాయం అందించే లక్ష్యంతో పంపిణీ చేయనున్నారు. రేపు ఉదయం 11 గంటలకు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రుణాల పంపిణీతో పాటు, మహిళలు అభివృద్ధి చెందడానికి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు కూడా అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# కళ్యాణ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల సూర్య న్యూస్:** మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం జడ్చర్ల పట్టణంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు యూనిఫామ్ చీరలు పంపిణీ,లబ్ధిదారులకు 112 కళ్యాణ లక్ష్మి%-%షాదీ ముబారక్ చెక్కులను అందజశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేస్తున్న యూనిఫామ్ చీరల పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని లబ్ధిదారుల కుటుంబాలకు 112 కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడపిల్లల వివాహానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకాల ఉద్దేశ్యమని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు.

## రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్‌కు క్రీడాకారుల ఎంపిక



**మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్ :** ఎస్ జి ఎఫ్ అండర్ 17 అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్ బాలబాలికలకు సెలక్షన్స్ సోమవారం నిర్వహించారు. ఎంపికలకు 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారని జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ డా ఆర్ శారదా భాయి తెలిపారు.అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్ ఈ నెల 25నుండి 27 వరకు జింఖానా గ్రౌండ్స్ హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలకు పంపిస్తామన్నారు.

# తపస్ ఊట్కూర్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక








**ఊట్కూర్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికై కృషి చేసే తపస్ (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు మండల అధ్యక్షులుగా కుంటిమారి కృష్ణ మరియు ప్రధాన కార్యదర్శిగా గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ?జిల్లా కేంద్రంలోని స్థానిక శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో తపస్ రాష్ట్ర మరియు జిల్లా బాధ్యుల సమక్షంలో జరిగిన ముఖ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఎన్నికల ప్రక్రియ అనంతరం, నూతన కార్యవర్గాన్ని ప్రకటిస్తూ తపస్ జిల్లా సమన్వయ కర్త నర్సింగప్ప ప్రకటించారు.?ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో తపస్ ఎల్లవేళలా ముందుంటుందని వారు కొనియాడారు.? మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, రాబోవు రోజుల్లో విద్యార్థుల విద్యా ప్రగతికి, విద్యాభివృద్ధికి సంఘం తరపున సేవలను విస్తృతం చేస్తామని నూతన కార్యవర్గం ధృఢ సంకల్పం వ్యక్తం చేసింది. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, మెరుగైన విద్యా వాతావరణం కోసం తపస్ నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు.

# ఇందిరమ్మ ప్రజా పాలనలో  మహిళా అభివృద్ధికి కృషి

### - అప్పాయిపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్



**లింగాల సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో  మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనేదే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అందుకు అనుగుణంగా మహిళా సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని అప్పాయిపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం అప్పాయి పల్లి గ్రామంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి పునాది లాంటి వారని, అందుకే ఆర్థికంగానే కాదు ఆరోగ్యంగా కూడా బలంగా ఉండాలని తెలిపారు. మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు అవసరమైన రుణాలు అందించడమే కాకుండా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ యూనిట్లు, ఆర్టీసీ బస్సులు, చిన్న మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని తెలిపారు. ప్రతి రంగంలో మహిళలను భాగస్వాములను చేస్తూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మన ముఖ్యమంత్రి మహిళలకు అండగా నిలుస్తున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగిలి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశాల నుండి దిగుమతి చేసుకునే పత్తిపై 11శాతం సుంకాన్ని  పునరుద్ధరించాలి

### - తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్





**పాలమూరు సూర్య న్యూస్:** విదేశాల నుండే దిగుమతి చేసే పత్తిపై 11 శాతం సుఖాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేశారు. పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని సిసిఐ రీజియన్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టిన ధర్నాలు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, తేమతో నిమిత్తం లేకుండా సీసీఐ ద్వారా రైతుల పత్తి పంటను కొనుగోలుచేయాలని, రైతులు పండించిన పత్తి పంటను ఎక్కడైనా స్వేచ్ఛగా విక్రయించే అవకాశం కల్పించాలని అన్నారు. విదేశాల నుండి దిగుమతి చేసుకునే పత్తిపై 11 శాతం సుంకాన్ని ఎత్తివేయడాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కపాస్ కిసాన్ యాప్ వలన కౌలు రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యాప్ అమలు వెనక్కి తీసుకోవాలన్నారు. రైతుల పూర్తి వివరాలు వ్యవసాయ శాఖ కపాస్ కిసాన్ యాప్ లో అప్డేట్ చేయకపోవడం వల్ల స్లాట్ బుక్ కాకపోవడం వల్ల రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రతి ఎకరాకు 12 క్వింటాల్ పత్తిని కొనుగోలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రతి ఎకరాకు కేవలం 7 క్వింటాల్ కొనుగోలు చేయాలని నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు 475/- బోనస్ అమలు చేయాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నారాయణపేట జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య, అశోక్ నగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బాలరెడ్డి,కార్యదర్శి శ్రీనివాసులు, గద్వాల జిల్లా కార్యదర్శి మహబూబ్నగర్ జిల్లా కార్యకర్తలు పత్తి రైతులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సిసిఐ అధికారులకు అందజేశారు.

# అంగన్వాడి కేంద్రాలలోనే ఫ్రీ ప్రైమరీ పాఠశాలను ఏర్పాటు చేయాలని ధర్నా



**అడ్డాకుల సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లోనే  ఫ్రీ పైమరి పాఠశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అడ్డాకుల మండల పరిషత్ కార్యాలయం ముందర అంగన్వాడీ టీచర్లు ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి సీ ఐ టీ యు జిల్లా ఉపాధ్యక్షుడు వి. కురుమూర్తి హాజరై మాట్లాడారు.  పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రవ్యాప్తంగా మండలానికి మూడు లేదా నాలుగు చొప్పున ఫ్రీ పైమరి పాఠశాలలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని ఈ ఫ్రీ ప్రైమరీ పాఠశాలలో చదివేందుకు అంగన్వాడీ కేంద్రాల్లో ఫోర్ ప్లస్ చిల్డ్రన్స్ ని తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది దీంతో భవిష్యత్తులో అంగన్వాడీ కేంద్రాలలో చిల్డ్రన్స్ కొరత ఏర్పడి అంగన్వాడీ కేంద్రాలు రద్దయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అయన ఆందోళన వ్యక్తం చేశారు.  ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలోనే ఫ్రీ పై మరి పాఠశాల ఏర్పాటు చేయాలని, అంగన్వాడి టీచర్స్ బోధన శిక్షణ ఇవ్వాలని,ఆయాలకు అదనపు వేతనాలు ఇవ్వాలని బీఎల్ఓ డ్యూటీ నుంచి అంగన్వాడి టీచర్స్ ను మినయించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని 30 సంవత్సరాలు దాటిన వారికి సర్వీసులు క్రమబద్ధీకరించి పర్మినెంట్ చేయాలనే తదితర డిమాండ్ లతో  సూపరిండెంట్ జైపాల్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కృష్ణవేణి,కల్పన, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆశన్ పల్లి హనుమద్దార్యుల 22వ ఆరాధన ఉత్సవాలు





**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామానికి చెందిన హనుమద్దార్యుల గురువు 22 వ పాద పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. మానవ జన్మమెత్తిన ప్రతి ఒక్కరు భక్తి భావంతో, గురు భక్తితో, ప్రేమ సహనంతో తోటి వారితో మెలగాలని అయన తనయుడు అనంతయ్య సూచించారు. వివిధ గ్రామాల నుండి అశేషమైన భక్తులు తరలి వచ్చి పూజాది కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## పారదర్శక మైన పాలన కోసమే ప్రజావాణి,
### ప్రజావాణి కార్యక్రమంలో (31) ఫిర్యాదులు,
### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్ :** సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్, అమరేందర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, 31, అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసంప్రజావాణిలో అందిన ఫిర్యాదులను పరిష్కరించడంలో ఏ శాఖా నిర్లక్ష్యం చూపకూడదని, పారదర్శకంగా ఫీల్డ్‌స్థాయిలో తనిఖీలు నిర్వహించి నివేదించాలని అధికారులును ఆదేశించారు. నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజలతో నేరుగా మమేకమయ్యే అవకాశం లభిస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరిండెంట్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి
### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
### - ప్రజావాణికి 112 ఫిర్యాదులు

**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 112 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులను అప్రమత్తం చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు మూడు నెలలకు పైబడి పెండింగ్ ఉన్న వాటిని రేపటి లోగా పరిష్కరించాలని ఆదేశించారు .సి.ఎం.ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లో నున్న వాటిని పరిష్కరించాలని ఆదేశించారు.పెండింగ్ ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కారం లో నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశం లో జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,ఆర్.డి.ఓ నవీన్, నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 141 ఫిర్యాదులు

**గద్వాల ప్రతినిధి సూర్యా న్యూస్:** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం 141 అర్జీల్లో, 106 అర్జీలు రెండు పడకల ఇండ్లకు సంబంధించగా, మిగతా 35 అర్జీలు రెవెన్యూ మరియు ఇతర విభాగాలకు సంబంధించి స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ .

**నాగర్ కర్నూల్ సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి 11 భూమికి సంబంధించిన,02 తగు న్యాయం గురించి, 01 భార్యాభర్తల గొడవలు అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతు ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ తెలియజేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి ఆదనపు కలెక్టరు



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణిహాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలను అందజేశారు. వారిసమస్యలను విని అర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్ ప్రజలు ఇచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమానికి 20ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన
### - ధ్వజస్తంభ దాత సంతోష్ కుమార్



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని పర్వతాపూర్ మైసమ్మ ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. మైసమ్మ అమ్మవారి ఆలయానికి ధ్వజస్తంభాన్ని రూ.6లక్షలు వెచ్చించి వితరణచేస్తున్న, అమ్మవారి భక్తుడు రాజాపూర్ మండలం తిరుమలపూర్ గ్రామానికి చెందిన కట్టసంతోష్ కుమార్ కుటుంబంతో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి నర్సింలు, మాజీ చైర్మన్లు కృష్ణయ్య, గోపాల్, నాయకులు మల్లయ్య, పుల్లారెడ్డి, వెంకటేష్ గుప్తా, రాజు, మెండే శ్రీను, బంగారు వెంకటేష్,అనిరుద్ చారి, శ్రీశైలం, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో పులిమామిడి విద్యార్థుల ప్రతిభ



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ (కరాటే) పోటీల్లో ఊట్కూర్ మండల పరిధిలోని పులిమామిడి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు లో జరిగిన ఈ పోటీల్లో విద్యార్థులు బంగారు, వెండి పతకాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట్ల శ్రీనివాసులు తెలిపారు.బంగారు పతకం గెలుచుకున్న విద్యార్థులు హారిక, రక్షిత, చరణ్ కాగా, కావ్యశ్రీ వెండి పతకాన్ని సాధించింది. కరాటే మాస్టర్ శేఖర్ మార్గదర్శకత్వంలో ప్రతిరోజు ఉదయం పాఠశాలలో శిక్షణ కొనసాగించడంతో ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన తెలిపారు.విద్యార్థుల సాధనను గుర్తించి సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ గౌడ్, రాములు, రమణ, ఆనంద్, మహేష్, కుర్మయ్య, శివలీల, సునీత తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే జీఎంఆర్



**అడ్డాకుల, సూర్య న్యూస్:** రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని భావించిన ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని దేవరకద్ర శాసనసభ్యుడు జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం అడ్డాకుల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళా సంఘాల మాదిరిగానే 15 నుండి 18 ఏళ్ల కిశోర బాలికల కోసం, అదేవిధంగా 60 ఏళ్ల పై పడ్డ వారి కోసం ప్రత్యేకంగా సంఘాలు ఏర్పాటు చేసి వారిని ఆదుకునే ఆలోచన ప్రభుత్వ చేస్తుందని అన్నారు. అనంతరం ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో అడ్డాకుల మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తల్లీ,కూతుళ్ల అదృశ్యం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఇద్దరు కుమార్తెలతో కలిసి తల్లి అదృశ్యమైన సంఘటన కొండాపూర్ లో చోటుచేసుకుంది.పోలీసుల కథనం మేరకు మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన వడ్డే జ్యోతి(26)ని గత కొన్ని సంవత్సరాల క్రితం కోయిలకొండ మండలం,కానాయిపల్లి గ్రామానికి చెందిన వడ్డే చిన్నయ్యకు ఇచ్చి వివాహం చేశారు.కాగా వీరికి ముగ్గురు ఆడ సంతానం కలరు.జ్యోతి చిన్నయ్యలు సంసార విషయమై గొడవ పడగా జ్యోతి కొండాపూర్ తన పుట్టింటికి తన ఇద్దరు ఏడు సంవత్సరాల వయస్సు కలిగిన కవల పిల్లలైనా సింధు,అనుషలతో వచ్చి కూలి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తుంది.కాగా ఈనెల 22వ,తేదీ ఉదయం నుండి జ్యోతి తన ఇద్దరు పిల్లలతో అదృశ్యమైనట్లు,తెలిసిన వారిని బంధువులను అడిగిన తల్లి కూతుళ్ళ ఆచూకీ లభించనందున జ్యోతి తల్లి దేవమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## కురుమిద్ద రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణం నుండి కురుమిద్ద వరకు రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో కురుమిద్ద గ్రామ ప్రజలు, బలరాం నగర్ కాలనీ వాసులు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. సోమవారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి జెసిబి తో రోడ్డు మరమ్మత్తు పనులను ప్రారంభించారు. కాలనీ వాసులు, కురుమిద్ద గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల శ్రీనివాస్ రెడ్డి, పాండురంగారెడ్డి, సుధాకర్, రంగయ్య, పెద్ద వెంకటయ్య, లింగం, ప్రసాద్, లక్ష్మణ్, శ్రీను తదితరులు ఉన్నారు.

## అనారోగ్యానికి గురై స్వీపర్ మృతి



**వంగూరు సూర్య న్యూస్ :** మండలంలోని ఉమ్మాపూర్ గ్రామానికి చెందిన ఎట్టయ్య(76) ఉప్పల పహాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వీపర్ గా పనిచేస్తూ అనారోగ్యానికి గురై సోమవారం చెందాడు. అతని కుటుంబాన్ని జిల్లా స్వీపర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు రజాక్ ఫారుక్ ఆలీ నాయకులు ఆంజనేయులు ఖాజా మైనుద్దీన్ తదితరులు పాల్గొని పరామర్శించారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
25 నవంబరు 2025

## మండల పరిషత్ కార్యాలయానికి గ్రామ పంచాయతీ ఎన్నికల సామాగ్రి



**లింగాల, సూర్య న్యూస్ :** గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చూడుతూ అందుకు అనుగుణంగా అధికారులు సమయాత్తం అవుతున్నారు. జిల్లా కేంద్రం నుండి సోమవారం ప్రత్యేక వాహనంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సామాగ్రిని లింగాల మండల పరిషత్ కార్యాలయంకు తరలించగా ఎంపిడిఓ చంద్రశేఖర్ వాటిని పరిశీంచి స్వాదినం చేసుకొని కార్యాలయంలోని స్టోర్ రూంలో భద్రపరిచారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్నికలకు సంబంధించిన పనులను త్వరితగతంగా అధికారులు పూర్తి చేస్తూన్నారు. ఎన్నికల సంఘము పంచాయతీ ఎన్నిక ల నోటిఫికేషన్ వచ్చే లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే విధంగా చర్యలు చెపాట్టారు. ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయడంతో గ్రామాలలో రాజకీయ వాతావరం వేడెక్కింది.

## నారాయణపల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని నారాయణపల్లి గ్రామంలో పేదల గృహ కలలను సాకారం చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా సోమవారం భూమి పూజ ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అర్హులైన కుటుంబాలకు ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించడంతో గ్రామ ప్రజల్లో ఆనందం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు శనాపల్లి శివ, కడరి గౌరమ్మ, మల్లయ్య, బాలు, అలాగే గ్రామ కార్యదర్శి, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. వేదమంత్రాలతో భూమి పూజ నిర్వహించిన అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పేర్కొంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది. ఇల్లు లేని కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. నారాయణపల్లిలో మొదలైన ఈ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో అనేక కుటుంబాలకు శాశ్వత ఆశ్రయం లభించబోతోంది అని తెలిపారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇల్లు కోసం ఎన్నేళ్లుగా ఎదురు చూస్తున్న కుటుంబాలకు ఈ కార్యక్రమం ఆశాకిరణం. ఈ నిర్ణయం గ్రామ అభివృద్ధిలో కీలక మలుపు అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య



**మాగనూర్ సూర్య న్యూస్ :** మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కొత్తపల్లిలో ఆదివారం రాత్రి జరిగింది. ఎస్సై అశోక్ బాబు తెలిపిన వివరాలిలా కొత్తపల్లికి చెందిన శంకర్ (19),బంధువుల అమ్మాయిని కొన్ని రోజులుగా ప్రేమిస్తున్నాడు. అమ్మాయి తల్లిదండ్రులు అమ్మాయి కి వేరే సంబంధాలు చూస్తుండటంతో తనకు అమ్మాయి దక్కదని మనస్థాపం చెంది ఇంట్లోని దూలానికి ఉరే వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై తెలిపారు. మృతుని అన్న మహేష్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే పర్యటన.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో నేడు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల 30 నిమిషాలకు కల్వకుర్తి మండలానికి చెందిన మహిళా సంఘం సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలిపారు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## ఇంచు అసైన్డ్ భూమి ఉన్న రికార్డులతో బయట పెట్టు

- ప్రలోభాలకు, ఆర్భాటాలకు లొంగే వ్యక్తిని కాదు
- పాలమూరు ప్రజల కన్నీళ్లు తుడచడమే నా నిబద్ధత
- డూబ్లీ కేటూ కాంగ్రెస్ నాయకుల స్వలాభం కోసమా నాపై ఆరోపణలు?
- కేసీఆర్ మానసిక క్షోభకు నీవు కారణం కాదా?
- కేసీఆర్ చలావతోనే వనపర్తిలో 1లక్ష 25వేల ఎకరాలకు సాగునీరు
- మీడియా సమావేశంలో కవితపై మాజీ మంత్రి. నిరంజన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** నలభై ఏండ్ల సుదీర్ఘ రాజకీయంలో ఏనాడూ ప్రలోభాలకు, ఆర్భాటాలకు లొంగలేదని... ఎవ్వరిపై కక్ష రాజకీయాలు చేయలేదని.. ఇంచు అసైన్డ్ భూమి ఉన్న రికార్డులతో సహా కవిత బయట పెట్టాలని... ఉమ్మడి పాలమూరు ప్రజల కన్నీళ్లు తుడచడమే నిబద్ధతతో కేసీఆర్ వెంట నడిచానని మాజీ మంత్రి. నిరంజన్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని నాగవరం వద్ద ఉన్న బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలపై నిరంజన్ రెడ్డి స్పందించారు.తండ్రి వయస్సు ఉన్న బీఆర్ఎస్ నేతలను మాట్లాడిన మా అధినేత కేసీఆర్ కూతురు అని ఏనాడూ మాట్లాడలేదని..డూబ్లీ కేటు కాంగ్రెస్ నాయకుల స్వలాభం కోసం సభ్యత, సంస్కారం లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడటం ఎంత వరకు సమంజసం అని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు.మొన్న సబితా రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, హరీష్ రావులపై మాట్లాడావు?ఇప్పుడు నా గురించి నిరాధారణమైన ఆరోపణలు,అబండాలు ఎవ్వరి స్వలాభం కోసం టార్గెట్ చేస్తున్నారని ప్రశ్నించారు. ఏనాడూ కక్షపూరిత రాజకీయాలు చేయలేదని.. 32కేసులు ఎవరి మీద పెట్టానో? కేసుల నెంబర్లు, వివరాలు బయట పెట్టాలని సవాల్ విసిరారు. 200 పైచిలుకు ఎస్సి, ఎస్టీ, ఇతర వారికీ విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేశానని పేర్కొన్నారు.కోర్టు తీర్పు అనంతరం కూడా పెబ్బేరు సంత విషయంలో నాపై అబండాలు వేయడం.. కొందరి రాజకీయ కుట్ర అని వ్యాఖ్యనించారు. రెవెన్యూ శాఖలో అగ్ని ప్రమాదం జరిగిన..అవగాహన లేకుండా అనటం సిగ్గుచేటని.. రికార్డులు అనేది తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయంలో కూడా లభిస్తాయన్న సోయి కూడా లేదన్నారు.నిన్ను నా బిడ్డ, చెల్లి అని ఏనాడూ కూడా అనలేదని.. కొందరి డూబ్లీ కేటూ నాయకుల మాటలు విని నాపై ఆరోపణలు చేయడం నీవిజ్ఞతకే వదిలేస్తున్నట్లు నిరంజన్ రెడ్డి అన్నారు. భూమిలో ఇల్లు కట్టుకున్న ఫామ్ హౌస్ పేరు పెట్టడం అనటం సిగ్గుచేటని... గంఢీపేటలో నీకేందుకమ్మా విలాసవంతమైన జీవితం అని ప్రశ్నించారు. తుమ్మళ్ల నాగేశ్వర్ ఓటమి పాలైన... కేసీఆర్ మంత్రి వర్గం చోటు కల్పించారని అన్నారు.టీవీ9 ఇంటర్వ్యూ లో రూ. 20లక్షల చేతి వాచి గురించి మాట్లాడితే మహిళల వల్ల బీఆర్ఎస్ పార్టీకి జరిగిన నష్టం అందరికి తెలుసునన్నారు.వనపర్తిలో 1లక్ష 25వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చింది కేసీఆర్, నేను కాదా? లేక రేవంత్ రెడ్డి అని అనుకుంటున్నావా అని నిరంజన్ రెడ్డి వ్యాఖ్యని%శీ%చారు.కేసీఆర్ చలవతో 69మినీ లిఫ్టు, 15చెక్ డ్యాంలు, 5వేల ఎకరాల భూసేకరణ చేసింది నిరంజన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. ఏడాది కాలంలో 7టీఏంసిల ఏదుల రిజర్వాయర్ పూర్తి చేశానని.. నీళ్ల నిరంజన్ రెడ్డి పేరు నేను పెట్టుకోలేదని... ప్రజలు పెట్టారని కవిత అది గుర్తు ఎరుగాలని నిరంజన్ రెడ్డి అన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి. వాకిటి శ్రీధర్, మాజి వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్. లక్ష్మా రెడ్డి, గట్టు యాదవ్, కృష్ణ నాయక్, అశోక్, చిట్యాల రాము తదితరులు ఉన్నారు.


## పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎంపీ డీకే అరుణమ్మ బహు మతుల అందజేత




**మహబూబ్‌నగర్ సూర్య న్యూస్ :** వ్యాస రచన పోటీలలో గెలుపొందిన వారికి మహబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె అరుణమ్మ వారి నివసం లో సోమవారం బహుమతులను అందజేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మహబూబ్నగర్ పట్టణం సౌత్ జోన్ పరిధిలోని పంచవటి పాటశాల, సంస్కార్ పాఠశాల,శిశు వికాస్ పాఠశాల, రవీంద్ర భారతి పాఠశాల,మహబూబ్ నగర్ హైస్కూల్, గీతం పాఠశాల, డిల్లీ ఒలంపాడ్ పాఠశాల లో బిజెపి దక్షిణ మండల అద్యక్షులు కరుణాకర్ రెడ్డి ఆద్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాస రచన పోటీలలో గెలుపొందిన వారికి పలమూరు పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణమ్మ చేతులమీదుగా ప్రతమ, ద్వితీయ బహుమతు లను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,విద్యార్థులు పోటీలో పాల్గొని తమ ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు ప్రతీ నిత్యం పాఠశాల ఉపాధ్యాయులు చెప్పే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదవడం తో పాటు క్రీడల్లోనూ రాణించాలని,పోటీపరిక్షల్లోనూ తమ ప్రతిభ ను కనబ్రాలి అన్నారు. కార్యక్రమము లో బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు జి.పద్మజారెడ్డి. జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, కృష్ణవర్ధన్ రెడ్డి, ఓబిసి మోర్చ జిల్లా అద్యక్షులు పి. యాదయ్య, పెద్ద నరసిమ్ములు, రాచల శ్రీధర్ పాల్గొన్నారు.

## ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

- పంచాయతీ ఎన్నికలు దగ్గరవుతున్న వేల కాంగ్రెస్ లో చేరికల జోరు
- రోజూ రోజుకు పట్టు తగ్గుతున్న బీ ఆర్ ఎస్, బలం పెంచుకుంటున్న కాంగ్రెస్



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రం నుంచి మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో పల్లె నిర్మల రాజు బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారికి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ .ఏ సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి స్థానిక ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ పార్టీ అందరికీ స్వాగతం పలుకుతుంది అని గ్రామాల్ని అభివృద్ధి చేసుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల్ జిల్లా సీనియర్ నాయకులు జోగు రవి, పోతురాజు సోమనాద్రి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువగా ఉండే పోలీసింగ్ విధానం అమలు

- జిల్లా నూతన ఎస్పీగా సునీత బాధ్యతలు





**సూర్య, వనపర్తి ప్రతినిధి:** జిల్లాలో ప్రజలకు మరింత చేరువగా ఉండే పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తానని వనపర్తి జిల్లాఎస్పీ. సునీత తెలిపారు.సోమవారం వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా సునిత బాధ్యతలు స్వీకరించారు. ముందుగా వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో డిఎస్పీ. వెంకటేశ్వరరావు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం నూతన ఎస్పీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, కార్యాలయంలో పదవీ బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పారదర్శక పాలన, సమర్ధమైన నేర నివారణ, సాంకేతిక ఆధారిత సమాచార వ్యవస్థలతో పోలీసు విభాగాన్ని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.ప్రజలకు స్పష్టమైన న్యాయం, వేగవంతమైన సేవ, భద్రతాభావం కల్పించడం పోలీసుశాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్ మాఫియా, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, అవినీతి, అసాంఘిక ప్రవర్తనపై రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## నూతన మండప నిర్మాణానికి విరాళం అందజేత



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండలంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ నూతన మండప నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన ఓబుల శెట్టి సంధ్య రాఘవేంద్ర దంపతులు రూ 25 వేలు విరాళంగా సోమవారం ఆలయ కమిటీ అధ్యక్షులకు అందజేశారు. ఆనంతరం ఆలయ కమిటీ సభ్యులు దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మీనరసింహస్వామి దివ్య ఆశీస్సులతో దంపతులు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో స్వామి వారి కృప కటాక్షాలు ఎల్లప్పుడూ చేకూరాలన్నారు.

## ఏ పీకే ఫైల్స్ ఓపెన్ చేయవద్దు : ఎస్సై జయన్న




**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** వాట్సప్ గ్రూపులలో ఏపీకే ఫైల్స్ వస్తే ఓపెన్ చేయకూడదని ఆత్మకూరు ఎస్సై జయన్న సూచించారు. ఏపీకే ఫైల్స్ పంపిన మీ మొబైల్ ఫోన్ హ్యాక్ చేయడం జరుగుతుందని కావున ఎవరైనా ఏ వాట్సాప్ గ్రూపులో ఏపీకే ఫైల్స్ పంపిన వారిపై తగు చర్యలు తీసుకోబడునని ఎవరైనా అలాంటి ఫైల్స్ పంపిన పోలీస్ అధికారుల సమాచారం ఇవ్వగలరని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఫోన్ చేసి, ఆధార్ నెంబర్లు అకౌంట్ వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు అడుగుతే ఎవరికి చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## అంకిళ్లలో చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**కోయిలకొండ సూర్యా న్యూస్:** మండలంలో ఉన్న అంకిళ్ల గ్రామపంచాయతీ లోని ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను మహిళలకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సంపత్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. మహిళలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి మల్లేష్, బుక్కీపర్లు,మహిళా సంఘం సభ్యులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం కేసు నమోదు ఎస్సై బి నరేష్



తెలకపల్లిమండల పరిధిలోని ఓ మహిళ అదృశ్యమైన సంఘటనపై సోమవారం పోలీసులు కేసు నమోదు చేశారు, ఎస్ఐ. బి. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మహిళ గీతకు ఈ నెల 21న ఉదయం 9 గంటల ప్రాంతంలో భర్తతో గొడవ జరిగింది, వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు వారిది ప్రేమ వివాహం కాగా అదే రోజు రాత్రి 7 గంటల ప్రాంతంలో గీత ఇంటి నుండి చెప్పకుండా బయటకు వెళ్లిపోయి తిరిగి రాలేదు వివిధ చోట్ల వెతికినా ఆమె జాడ కనిపించలేదు, ఈ మేరకు బాధిత భర్త కురుమూర్తి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## పోగొట్టుకున్న110 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్పీడీ. జానకి







**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొత్తం 110 మొబైల్ ఫోన్లను ఎస్పీడీ జానకి సోమవారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఈఐఆర్ పోర్టల్ సహకారంతో ట్రేస్ అవును సండే మొబైల్ ఫోన్లను తిరిగి పొందవచ్చని, దేశవ్యాప్తంగా మొబైల్ ట్రాకింగ్‌నుమరింత పారదర్శకంగా, వేగవంతంగా మార్చిందన్నారు. డిజిటల్ సురక్షపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనవసరమైన లింకులు ఓపెన్ చేయకూడదని, తెలియని నంబర్లకు పంపే ఓటిపి, పిన్, బ్యాంక్ వివరాలు ఎప్పటికీ షేర్ చేయకూడదన్నారు. ఫేక్ యాప్స్ మరియు ఫిషింగ్ లింకుల నుండి దూరంగా ఉండాలని, ఫేస్ బుక్ మరియు ఇన్స్టాగ్రామ్ లలో లోన్స్ ఇస్తామని అనవసరమైన లింకులు క్లిక్ చేయకుండా బ్యాంక్ ల ద్వారా నేరుగా వెళ్లి తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, రామ్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, ఆర్ఐ కృష్ణయ్య, ఐటీ సెల్ ఎస్ఐ రవి, టూ టౌన్ ఎస్ఐలు, ఐటీ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

**రేపు పాత సామాన్ల వేలం –ఎస్పీ. డీ.జానకి :** జిల్లా పోలీస్ కార్యాలయం లో పాత సామాన్లను ఈనెల 26 నవంబర్ ఉదయం 10 గంటలకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం, కవాతు మైదానం ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఎస్పీ డి.జానకి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత కంప్యూటర్లు, యుపిఎస్లు, ప్లాస్టిక్ లాటిస్, డ్రాగన్ లైట్స్, నెట్ కేబుల్స్, ఇనుప బీరువాలు వేలం వేయబడనున్నాయని తెలిపారు.ఆసక్తి గల బిడ్డర్లు వేలంలో పాల్గొనాలని కోరారు.

**గ్రీవెన్స్ డే లో 19 దరఖాస్తులు ఎస్పీ డి. జానకి :** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఎస్పీ డి. జానకి మొత్తం 19 మంది అర్జీదారుల వినతులను స్వయంగా స్వీకరించి ఫిర్యాదుదారులసమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం ఆలస్యం కాకుండా చూడాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. భార్య ను హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు : అక్రమ సంబంధానికి అడ్డు వస్తుందని భార్యను క్రూరంగా హతమార్చిన భర్తకు కోర్టు జీవిత ఖైదు కఠిన శిక్ష విధించిందని ఎస్పీడీ జానకి తెలిపారు. హన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు ప్రకారం నిందితుడు మిర్యాల రాములు భార్య మిర్యాల భీమమ్మను 2023 ఏడాది జనవరి 26న సైకిల్ హ్యాండిల్తో చాతి కడుపుపై దాడి చేసి దారుణంగా హతమార్చాడని తెలిపారు. ప్రిన్సిపాల్ సెషన్స్ జడ్జ్ కల్యాణ్ చక్రవర్తి జీవిత ఖైదు మరియు రూ.2,000/- జరిమానా విధిస్తూ తీర్పును ప్రకటించారని పేర్కొన్నారు. కేసును విజయవంతంగా పూర్తి చేసిన ఎస్సై పోలీస్ సిబ్బందిని,పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుదర్శన్ రెడ్డి, కోర్టు డ్యూటీ అధికారి రాఘవేందర్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు మడ్డి ఇమాన్ గౌడ్



**పెద్దకొత్తపల్లి. సూర్యా న్యూస్:** మండల పరిధిలోని మరికల్ గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రవ్యాప్త కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమంలో భాగంగ సోమవారం మహిళలకు చీరల పంపిణీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆదేశాల మేరకు నిర్వహించబడింది. గ్రామంలోని మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తూ, కార్యక్రమాన్ని సమన్వయం చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు మడ్డి ఇమాన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల గౌరవం, సంక్షేమం కోసం కట్టుబడి ఉంది. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రతీ మహిళ ముఖంపై చిరునవ్వు తెప్పించడం లక్ష్యంగా చేపట్టిన గొప్ప సంకల్పం. పేదరికం ఎలా ఉన్నా, గౌరవం అందరికీ ఉండాలి అన్న భావంతో ప్రభుత్వం ముందుకొచ్చింది అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మారోజు నరేంద్ర చారి, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు పుట్ట రమేష్, మాజీ వార్డు సభ్యుడు పుట్ట చిన్నయ్య, బడ ఫాషా, కాకం లింగస్వామి, గ్రామ సంఘం కార్యదర్శి శాభేరా బేగం, బుక్‌కీపర్ దాసరి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహణ: అదనపు ఎస్పి రియాజ్ హూల్ హక్



**మరికల్ సూర్య న్యూస్:** నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు విభాగం తరపున ప్రజల భద్రత, చట్టవ్యవస్థ సంరక్షణ, అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతమైన స్పందన లక్ష్యంగా మరికల్ పట్టణ కేంద్రంలో ప్రత్యేక మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది అని అదనపు ఎస్పి ఎండి రియాజ్ హూల్ హక్ తెలిపారు. రానున్న స్థానిక సంస్థలను దృష్టిలో ఉంచుకుని శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు సిబ్బందికి మాబ్ కంట్రోల్‌లో అనుసరించాల్సిన విధానాలు, కార్యాచరణ ప్రణాళిక, ప్రజల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గందరగోళ పరిస్థితుల్లో శాంతిభద్రతలను ఎలా పరిరక్షించాలి అనే అంశాలపై సూక్ష్మంగా శిక్షణ ఇవ్వడం జరిగింది అని అదనపు ఎస్పి తెలిపారు. మాక్ డ్రిల్‌లో సిబ్బంది ఫుట్ ఫార్మేషన్, టీమ్ కోఆర్డినేషన్, హెచ్చరిక విధానాలు, చట్టపరమైన చర్యల ప్రక్రియలను ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. ఈ డ్రిల్ ద్వారా పోలీసులు ఏదైనా అనూహ్య పరిస్థితుల్లో తక్షణం, సురక్షితంగా స్పందించేందుకు సిద్ధంగా ఉంటారని అన్నారు. ప్రజల భద్రత మనకు అత్యంత ప్రాధాన్యం అని ప్రతి పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో, ప్రొఫెషనల్‌గా మాబ్ కంట్రోల్ నిర్వహించగలగాలి. ఇలాంటి డ్రిల్లులు రెగ్యులర్‌గా నిర్వహించడం ద్వారా తక్షణ స్పందన సామర్థ్యాన్ని పెంచుతున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్సై రాము, ఆర్ ఎస్ఐ లు శివశంకర్, మద్దయ్య, కానిస్టేబుళ్లు మరియు ఇతర సిబ్బంది పెద్ద తదితరులు పాల్గొన్నారు.

## బోరు మోటార్‌కు మరమ్మత్తులు

### - కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కేతావత్ రవికుమార్



**చారకొండ, సూర్యన్యూస్:** మండలంలోని కమల్‌పూర్ పంచాయతీ పరిధిలో నూకల చింతవాడిక తండాలో సింగిల్ ఫేస్ బోరు మోటరు చెడిపోయింది. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు కేతావత్ రవికుమార్ తన సొంత ఖర్చులతో బోరు మోటర్ ను మరమ్మత్తులు చేసి, తాగునీటి సమస్య పరిష్కరించారు. అదేవిధంగా తండాలో వీధి దీపాలను ఏర్పాటు చేశారు. తమ తాండ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో తండవాసులు పాల్గొన్నారు.

## సమైక్యతను చాటిన 4 కే రన్

### - సమైక్యతా స్ఫూర్తి సర్దార్ పటేల్ - ఎంపి, కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన 4 కే రన్ జాతి సమైక్యతను చాటింది.ఈ ర్యాలీలో వందలాది మంది విద్యార్థులు,యువకులు,నాయకులు,అధికారులు జాతీయ జెండా చేతబూని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని బారంబావి దగ్గర ఉదయం పాలమూరు ఎంపి డికే అరుణ, జిల్లా కలెక్టర్ పట్నాయక్ పూజ కార్యక్రమాలు నిర్వహించి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ సుభాష్ రోడ్, సెంటర్‌చౌక్, మెయిన్‌రోడ్, సావర్కర్ చౌరస్తా, సత్యనారాయణ చౌరస్తా గుండా మిని స్టేడియం గ్రౌండ్ వరకు సాగింది.ఈ సందర్భంగా ఎంపి,కలెక్టర్ మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ సమైక్యతకు స్ఫూర్తి అని దేశాన్ని ఒక్కటి చేయడంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు.ఆయన జీవితం అందరికీ ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్, డిఎస్పీ లింగయ్య, జిల్లా విద్యా అధికారి గోవింద రాజులు, బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, కే.రతంగ్ పాండు రెడ్డి, కొండయ్య, జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,ప్రధాన కార్యదర్శులు తిరుపతి రెడ్డి, లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్, బాలరాం రెడ్డి,జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మచీరలను, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని మహిళా సమైఖ్య కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండల పరిధిలోని మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను,మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 85మంది కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సోమవారం పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని,మండల పరిధిలోని మహిళలకు కూడా ప్రభుత్వ స్థలం ఉన్నట్లయితే పెట్రోల్ బంక్ ను మంజూరు చేస్తామని,ఇప్పటికే మండలానికి కరెంటు కొరతను తీర్చేటందుకు సబ్‌స్టేషన్ల మంజూరయ్యాయని, మండలంలోనికొన్నిగ్రామాలకు ఈమధ్యనే కొత్తరోడ్లు కూడా మంజూరయ్యాయని, మండలంలోని వివిధ అభివృద్ధి పనులకు రూ.1కోటి, 50లక్షల నిధులను కేటాయిస్తామని,మండల వ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డు ఉండి 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు ఇస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నర్సింలు, డిపిఎంలు రామ్మూర్తి, అరుణ, మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ హరలింగం, మండల ప్రత్యేక అధికారి సునీత,ఎంపీడీవో జయరాం నాయక్, ఇంచార్జ్ తహసిల్దార్ మురళి, ఎంఈఓ నాగ్యా నాయక్,ఏఎంసీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రయ్య,డిటి సువర్ణ, ఆర్ఐలు రామాంజనేయులు, గాయత్రి, ఏపీఎం శ్రీహరి, మండల మహిళా సమైక్య అధ్యక్షులు అనిత, ప్రధాన కార్యదర్శి జ్యోతి, సీసీలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సూపర్డెంట్‌గా పదవి బాధ్యతలు : పూజారి జగదీశ్వర్

**పదర. సూర్య న్యూస్.** పదర మండల పరిషత్ సూపరిండెంట్‌గా పూజారి జగదీశ్వర్ సోమవారం నాడు పదవి బాధ్యతలు తీసుకున్నారు. బల్మూర్ మండల పరిషత్ నుండి డిప్టేషన్ పై పదర మండల పరిషత్ సూపర్డెంట్ గా వచ్చినట్లు ఆయన తెలిపారు. గతంలో పదర మండల పరిషత్‌లో సూపర్డెంట్ గా పనిచేసి బల్మూరు మండలకు వెళ్లారు. అనంతరం అమ్రాబాద్ ఇన్చార్జ్ ఎంపీడీవోగా పనిచేశారు. తిరిగి బల్మూర్ మండల పరిషత్ సూపరిండెంట్‌గా బదిలీ అయినారు. తిరిగి సోమవారం నాడు పదర మండల పరిషత్ సూపరిండెంట్ గా బాధ్యతలు తీసుకున్నారు.

# మహిళల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని దేవరకద్ర శాసన సభ్యులు జి. మధు సూదన్ రెడ్డి అన్నారు. భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం ఆయన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల శ్రేయస్సు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, వడ్డీ లేని రుణాలు, మహిళ సంఘాలకు అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణ, పెట్రోల్ బంకులు, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, మహిళ క్యాంటీన్లు, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకెళుతున్నామని అన్నారు. ప్రజాపాలన రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున ఆడబిడ్డలకు చీర పెట్టి గౌరవించాలని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది ఆడ బిడ్డలకు కోటి చీరలు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, తెల్ల రేషన్ కార్డ్ ఉండి 18 ఏళ్లు పూర్తి అయిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మహిళల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి మహిళ సంఘాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుంచి కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలని సంకల్పించుకున్నారని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలలో మొత్తం 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని , రాబోయే రోజుల్లో సంఘాలలో కోటి మందిని పెంచి వారిని కోటీశ్వరులను చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించుకుందని తెలిపారు. అంతేకాక ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు 20వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించిందని గుర్తుకు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పోతే, మన ప్రజా ప్రభుత్వం అట్టి అప్పులకు 6000 వేల కోట్ల మిత్తి కట్టుకుంటూ, ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తుందన్నారు, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి



ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో చేయలేనిది దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని, చిన్న చింతకుంట మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని, దమగ్నాపూర్ 200 కోట్లతో అంతర్జాతీయ స్థాయి యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, 45 కోట్లతో పల్లమరి వద్ద ఏటిసి కాలేజ్ నిర్మించుకోబోతున్నామని, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో 35 కోట్లతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి, 110 కోట్లతో కురుమూర్తి దేవస్థానం వద్ద ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, త్వరలో పనులు పూర్తవుతాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణను ప్రపంచంతోనే పోటీ పడేలా కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతుందని, మహిళలు సంతోషంగా ఉంటే వారి కుటుంబం తద్వారా రాష్ట్రం కూడా సంతోషంగా ఉంటుందని భావించి ముందుకు వెళ్తున్న మాప్రభుత్వం పైమీ అండదండలు, ప్రేమ, ఆశీస్సులు ఉండాలని కోరారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మహిళల పై భరోసా,నమ్మకంతో ప్రభుత్వం మహిళల ను భాగస్వామ్యులు చేస్తూ చేపట్టడం జరుగుతుందని అన్నారు. బ్యాంక్ లింకేజీ,స్త్రీ నిధి, జీవనోపాదుల కార్యక్రమంలతో పాటు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల మౌలిక వసతులు కల్పన రిపేర్ పనులు చేపట్టినట్లు తెలిపారు. మహిళల గౌరవం పెంచేలా స్వయం సహాయక సంఘాల మహిళలకు నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నట్లు, 18 సం.లు నిండిన ప్రతి చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు పొదుపు సంఘాలను బాగా నిర్వహించి గ్రామం,మండలం,జిల్లాకు పేరు తేవాలని కోరారు. యాసంగి సబ్సిడీ విత్తనాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నాణ్యమైన భోజనాన్ని అందించాలి : ఎమ్మార్వో బి.నరేందర్

**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో నరేందర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.రిజిస్టర్స్, స్టాక్ రూమ్ కిచెన్ రూమ్ ఆఫీస్ రూమ్ లివింగ్ రూమ్ చెక్ చేయడమైనది. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మార్వో భోజనానికి సంబంధించిన టువంటి పలు రికార్డులను పరిశీలించి నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని వడ్డించాలని హాస్టల్ వార్డెన్ నర్సింలుకు



తెలియజేశారు. ఎమ్మార్వో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించడంతోపాటు బియ్యం నాణ్యత వంట విధానం కిచెన్ శుభ్రత తాగునీటి సదుపాయంలో సక్రమంగా నిర్వహించాల న్నారు వంట పాత్రలు శుభ్రంగా కడిగి వంటలు చేయాలన్నారు భోజనములో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలే అని అన్నారు. భోజనాన్ని రుచికరంగా శుభ్రంగా, నాణ్యతతో వండాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. ఆహార నాణ్యత పై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అలాగే పిల్లల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు.

## పాలమూర్ రంగారెడ్డి రిజర్వాయర్‌ను సందర్శించిన, కల్వకుంట్ల కవిత



**రేవల్లి(ఏదుల) సూర్య న్యూస్:** ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత సోమవారం ఏదుల,రేవల్లి మండలలలోని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు నిర్మాణ పనులు పురోగతిని నీటి నిల్వ సామర్థ్యాన్ని ఆమె పరిశీలించిన అనంతరం, ఇరిగేషన్ శాఖ అధికారులతో ప్రాజెక్టు పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడరాదని, పంప్ హౌస్ మోటార్ల పనితీరు ఎంతవరకు వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. ముంపుకు గురైన బండరాయి పాకుల, కొంకలపల్లి గ్రామాలకు నష్టపరిహారం గురించి అడిగి తెలుసుకున్నారు. రేవల్లి, ఏదులకు వెళ్లే రహదారి గోతులతో ప్రయాణిచడానికి వీలులేకుండా చాలా ఘోరంగా ఉందన్నారు. ఈరహదారి నిర్మాణానికి అనుమతులు వచ్చినవని. ప్రస్తుతం మట్టి రోడ్డు పని నడుస్తుందని, త్వరలోనే పూర్తిగా రోడ్డు వేస్తామని ఇరిగేషన్ శాఖ జిల్లా డిఈ విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి పార్టీ కార్యకర్తలు, అధికారులు తదితరులున్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757